Reg No. 1118

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 19-7-1944 No 94

విడిప్రతి అణాన్నర.



మరొక క్షామానికి వంగరాష్ట్రం గురికావచ్చు

కలకత్తా మేయరు గారి భయము

బొంబాయి, జూలై 17: "స్వదేశ ఉద్యమమునకు జన్మస్థానమైన బెంగాలు, రవీంద్రకవి చంద్రుడు, ఆచార్య ప్రఫుల్ల చంద్రరే, సర్ జగదీశ్ మున్నగు ప్రతిభావంతులను పుత్రరత్నములనుగన్న బెంగాలు నేడుదిక్కులేని స్థితిలోనున్నది రాష్ట్రమున దంతట క్షామదేవత అంటురోగములు : చ్చులబిడిగా తాండవించు చున్నవి" అని బొంబాయి కార్పొరేషనవారు తన గౌరవార్థమై గావించిన అల్పాహారవిందు సమయమున బొంబాయి మేయరు ఒసంగిన స్వాగతోపన్యాసమునకు సమాధానముచెప్పుచు కలకత్తా మేయరు ఆనందీలాల్ పొద్దార్ గారు చెప్పిరి.

ఇంకను వారిట్లు చెప్పిరి. కలకత్తా కార్పొరేషనులో మేమెట్టి అసాధారణ పరిస్థితులలో పనిచేయవలసి వచ్చుచున్నదో బహుశః మీకు తెలిసియుండదు. మంత్రివర్గము వారు ఉదాసీనముగా నున్నారను విషయము స్పష్టమే. సెక్రటేరియటుకును కార్పొరేషనుకును పరస్పర సహకారభావము లేకన్నది వీధులలోని చెత్తను తీసివేయు సమస్య యింకను పరిష్కరింప బడకుండ చాల అసంతృప్తికరమగు స్థితిలో నున్నది. మా రాష్ట్ర గవర్నరను కానేగారి హృదయపూర్వకమగు తోడ్పాటుతో ఈ సమస్యను తొలగింప నేను ప్రయత్నించుచున్నాను. నా ప్రయత్నములు ఫలప్రదమైనవని చెప్పుటకు తీయ సంతసించుచున్నాను.

కలకత్తా సమస్యలు

బొంబాయిలో మంచి ప్లాను నరుపరించి నిర్మింపబడిన గృహములను పరిశుభ్రమైన వీధులను పొద్దార్ గారు మెచ్చుకొనియిట్లు చెప్పిరి: బొంబాయి సమస్యలకును, కలకత్తానగరసమస్యలకును చాల భేదము కలదు. ప్రస్తుత సమయమున కలకత్తా ప్రాచ్యరంగ యుద్ధమునకు కేంద్రస్థానమై యున్నది. చాలమంది సివిలియనులు, సైనికులు కలకత్తానగరికి వచ్చియున్నారు కలకత్తాలో యిప్పుడు 80 లక్షల కంటె హెచ్చు ప్రజలున్నారు. మిలిటరీ వారికి కట్టలు యుంచుండటచేత, సివిలు ప్రజలకు సాధారణముగా కావలసిన పదార్థములు దొరకుటలేదు కలకత్తాకు పాలు, కూరగాయలు లోతట్టు ప్రాంతము నుండి రావలసియున్నది. కాని ఆప్రాంతములో క్షామమేర్పడియున్నది. అదిగాక ఆప్రాంతములో సైనికశిబిరములనేకము కలవు. కలకత్తాకు రావలసిన పదార్థము తయ్యు సైనికులకు సరఫరాయగుచున్నది. కలకత్తా నీటికిగూడ చాల గిరాకి కలిగినది. కలకత్తాలోతట్టు ప్రాంతమునందలి క్షామము యింకను ఆందోళన కలిగించుచున్నది. ఈసంవత్సర క్షామమువల్ల 2కోట్ల ప్రజలు అవస్థపడుదురని నేను భయమందుచున్నాను. వర్షములు లేక పోవుటచేత 'ఆస్' పైరులో 100 కి 50 వంతులు చెడిపోయినది. ఇందువల్ల 5,6 వారములలో యిదివరకుకంటె గొప్ప క్షామము కలుగుట కనువుదారుణ పరిస్థితు లేర్పడినవి.

స్థానిక స్వపరిపాలనా సంస్థల సభ

అనంతరము బొంబాయి మేయరు నాగినదాసుమస్టరుగారు మాటలాడుచు, భారతదేశమునందలి అన్ని స్థానిక స్వపరిపాలనా సంస్థల ప్రతినిధులసభను త్వరలో తాను సమావేశపరుప దలచుచుండెనని చెప్పిరి. (అ. ప్రె)

ఆచారిగారితో కలకత్తా మేయరు సంభాషణ

మదంగని, జూలై 17: నిన్న గాంధిమహాత్ముని కలిసికొని మాట్లాడియుండిన కలకత్తా మేయరు ఆనందీలాల్ పొద్దారు, కలకత్తా కార్పొరేషను సభ్యులగు శ్రీజ్ఞానాంజన్ నియోగిగారలు, శ్రీ సి. రాజగోపాలాచారిగారిని కలిసికొని మాట్లాడిరి. కాంగ్రెసు-లీగు రాజీకి ఆచారిగారు ప్రతిపాదించిన సూచనలను, వానివల్ల తూర్పు బంగాళమునందలి హిందువులకు కలుగు లాభనష్టములను వారు ఆచారిగారితో చర్చించిరి. అ. ప్రె.

సు. రా. సెక్యూరిటి ఖైదీల విడుదల

లక్నో, జూలై 17: జూలై మొదటి వారంవరకు సంయుక్త రాష్ట్రపు జైళ్లలో దాదాపు పెన్నుమంది సెక్యూరిటీ ఖైదీలుండేవారు. అటు తరువాత 150 మంది ఖైదీలు విడుదలైనారు. దేశ పరిస్థితులు మార్పు చెందుటచేత కాంగ్రెసులో తీవ్రవాదులుగా పరిగణించబడినవారందరూ వచ్చే రెండు మూడు మాసముల లోపల విడుదల చేయబడ వచ్చునని విశ్వసించబడుచున్నది.

ఢాకాలో కర్ఫ్యూ ఉత్తరువు

ఢాకా, జూలై 17: ఢాకాలో పరిస్థితులు క్రమక్రమముగా అభివృద్ధియగుటచేత గత జూలై 1 తేదీన 144 సెక్షన్ క్రింద జారీ చేసిన, కర్ఫ్యూ ఉత్తరువును నేటినుండి అధికారులు ఉపసంహరించుకొనిరి.

బెంగాలులో బియ్యం హెచ్చుధరలు

గజెట్‌లో ధరలప్రకటనలను అణచటానికి ప్రయత్నం

కౌన్సిలులో అడ్జర్నమెంటు ప్రతిపాదన

కలకత్తా, జూలై 17: బెంగాలు రాష్ట్రములో వివిధ జిల్లాలందు బియ్యముయొక్క సరియైన వెలలను రాష్ట్ర గెజిటులో అపుడపుడు ప్రచురణ కావుంచా బెంగాలు ప్రభుత్వం అణచివేయుటను గూర్చి చర్చ చేయటానికి అవకాశమివ్వాలని ప్రతిపక్షవారివాళ బెంగాలుకౌన్సిలులో దెచ్చిన అడ్జర్నమెంటు ప్రతిపాదనకు అనుమతి ఇవ్వబడెను. బెంగాలు పెనెన్సీ చట్టప్రకారం ఆహారపదార్థాల పరియైన వెలలను గెజిటులో ప్రచురించుట ప్రభుత్వంవారి విధియనిన్నీ 30 లేక 40 సెంట్లనుండి ధరలు ప్రకటింపబడుచుండుట ఆచారమైయుండెననిన్నీ ప్రతిపాదకుడు నుడివెను.

కొన్ని జిల్లాలలో బియ్యం ధరలు కంట్రోలు వెలకంటె యెక్కువగానున్న ఈ సమయమున ప్రభుత్వంవారు కావలెననియే అట్టి ప్రచురణను అణచివేయుట న్యాయం కాదనిరి.

కంట్రోలుధర కంటెను యెక్కువగా నుండే అక్రమ ధరలు గెజిటులో ప్రకటించవచ్చునో లేదో అనే సందేహం కలిగినందున ప్రభుత్వంవారు ఆధరలు ప్రచురించలేదనిన్నీ, అలా ప్రచురించడం తప్పు కాదని న్యాయశాస్త్రవేత్తలు అభిప్రాయాలు తెలిపితే కంట్రోలు వెలలకు యెక్కువైనా సరే అట్టి ధరలను ప్రభుత్వంవారు గెజిటులో ప్రకటించుటకు పూనెదరనిన్నీ ప్రభుత్వప్యోదు తీర్మానాన్ని అడ్డుతూ చెప్పెను.

ఆగ్యత్తుడు అడ్జర్నమెంటు ప్రతిపాదనకు అనుమతిచ్చి జులై 24 తేదీన చర్చ జరుగునట్లు తెలిపిరి. అ. ప్రె.

బొంబయి ప్రణాళిక ప్రశంస

కలకత్తా, జూలై 16: ఎన్. ఆర్. సర్కార్ గారు రోటరీ క్లబ్బులో ఇల్లా చెప్పారు. యుద్ధానంతరం ఆర్థికమాంద్యం, నిరుద్యోగం తాండవిస్తయి. తాత్కాలిక ప్రతిక్రియలు చాలవు. బొంబయి ప్రణాళిక మొత్తంమీద దివ్యంగా వుంది. జాతీయ ప్రభుత్వం వస్తేగాని ఇది సఫలం గాదు.

సెయింట్ లో లో అమెరికా సేనల ప్రవేశం

పాంట్ హెర్బర్ట్ ప్రాంతాల తీవ్ర శత్రునిరోధం

లండన్, జూలై 16: సెయింట్‌లో పట్టణంలోకి అమెరికన్ గస్తీ సేనలు చొచ్చుకువెళ్లటం, నోయెర్సు చుట్టుపట్లా, పూళ్లోనుగూడా గొప్ప యుద్ధం జరుగుచూండటం, కేన్ నైరృతిన బ్రిటిషువారు పెద్దదాడి ప్రారంభించటం - ఇవీ ఇవాళ పశ్చిమరంగ యుద్ధవిశేషాలు.

మిత్ర ప్రధాన శిబిరంనుంచి: అమెరికన్ గస్తీ సేనలు సెయింట్‌లోలోకి ప్రవేశించినయి. ఇంటింటికీ యుద్ధం జరుగుతోంది ఎవర్సీ పొలిమేరలకు బ్రిటిషుసేనలు చేరినయి. టిల్లీ ఆగ్నేయాన 8½ మైళ్ళలోవున్న జెండెస్ గ్రామం పూర్తిగా ఇప్పుడు మిత్రసేనల వశమైంది. దక్షిణదిశగా ఒక అరమైలు పురోగమనం సాగింది. పాంట్ హెర్బర్టు పశ్చిమాన శత్రువు తీవ్రంగా కాలు ప్రదేశంలో నిరోధింపజూచాడు. 16 టాంకులు పోగొట్టుకున్నాడు డెమెలిచర్‌లో జాన్ మనవశమైనాక పెరీల్స్ సెయింట్‌లో రస్తాకు లెమెన్సల్ లిగాట్ వద్ద ముప్పు తెచ్చిపెట్టాం. పెరీల్స్‌కు కొంచెం ఉత్తరాన వరద ప్రాంతానికి మన గస్తీసేనలు అడ్డుపడి లెస్ మిల్లియర్స్‌ను పట్టుకున్నాయి.

శత్రు ప్రతిఘటన

రాయిటర్స్ విలేఖరి ఇల్లా గ్రాస్తున్నాడు: సెయింట్‌లోలో ఒక్క తూర్పున తప్ప మిగతా ప్రాంతాల శత్రు ప్రతిఘటన చాలా మమ్మరంగా వుంది. ఉదయం అమెరికన్లు కొన్ని వందల గజాలు ముందుకు పోయారు. మధ్యాహ్నం శత్రువుగృహం ఎక్కువతంతో పురోగమనం మందగించింది. కేన్ దక్షిణాన ఆగ్నేయాన శత్రు సేనలకు మొప్పంవచ్చింది. అందువల్ల రోమెల్ తన టాంకు బలగాన్నంతా సమీకరించి దెబ్బకొట్టాలని చూస్తున్నాడు.

అతని టాంకుదళం యిప్పుడు బక్నీనదీ తీరాన యెస్కువద్ద నిలచివుంది. ఏకుణార్నన్నా దాన్ని పునికొల్పవచ్చు. అమెరికన్ సూచి సేనలు లెస్సేపేర్సు సెయింట్‌లోలవద్ద త్రిశూలంగా పొడుస్తున్నయి.

ఆయ్‌నదిలాకులు శత్రువులు మూసీశారు. అందువల్ల కట్టలపై పొర్లి నీరు ప్రవహిస్తోంది ఇక్కడ బ్రాడ్లీసేనాని చెదరిపోయిన తన సేనలను చేరతీసుకువస్తున్నాడు. సెయింట్‌లోకు పెరీర్సుకు ఇప్పుడు సంబంధం విడిపోయినట్లే. ఆరోడ్డుకు రెండు మైళ్లలో వున్న మ్యూరాండ్ మిత్రులవశమైంది. లెస్సేపేర్స్‌ల రోజు గడ్డరపడుతోంది. సెయింట్‌లోకై రోజు రోజుకు యుద్ధం భీకరమౌతోంది. ఇది మంచి కీలకమైన రహదారులకూడలి. శత్రువుల కిది వుపయోగం తప్పితే మనకు అక్కరకు రారాదని వాళ్లు చివరదాకా పోరి తీరుతారు. ప్రతి అంగుళానికి మన్ని నిలబెడుతున్నారు. చబ్బి చెడిచాయంగల చిన్నపాలని 400 గజాలు సంపాదించాం.

సెయింట్‌లోలో ఆటూపోటూ

సెయింట్‌లోవద్ద ఆరు డివిజన్లు ఘోర యుద్ధం చేస్తున్నయి. నష్టాలు విపరీతంగా వున్నాయి. శత్రుధాటికి తాళలేక లోపలికి పోయిన మిత్రసేనలు పూరిబయటకు వచ్చేసినయి.

నోయేర్సు యుద్ధం

ఓడాకారంగంలో నోయేర్సు రైల్వే స్టేషనుకై గాలివానలాగ యుద్ధం జరిగాక ఇప్పుడు చుట్టుపట్ల యుద్ధం భీకరంగా సాగుతోంది. వూళ్ళోగూడ ముష్టాముష్టి యుద్ధమౌతోంది. ఎంతో యుద్ధం సాగుతోందిగాని ఇవాళ పురోగమనం ఏమీ కనిపించటం లేదని ఒక అధికారి చెప్పాడు. రైలుస్టేషను ఎల్లాయినా లాక్కుందామని శత్రువులు తిరుగుదెబ్బ తీస్తున్నారు. ఈ ప్రాంతాల రెండు దెబ్బలు తీశాకమనపని కొంచం 'సరి' పడింది. మిస్సీరద్ద శత్రువుల ప్రతిఘటన మేరమీరుతోంది. కేన్ రస్తాన విల్లర్స్‌బోకేజ్‌లో ఒక్కొక్క ఇంటిలోనూ వాళ్లను బయటకు లాగే పరికి గుద్దులూదవలసి వస్తున్నయి. ఒక గంటపైగా

2 వ పేజీ చూడుడు

ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదు

ముందు సాంఘిక పరిష్కారం జరగటం అవసరం

సిమ్లా, జూలై 17: ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి ఇక్కడ విషయజ్ఞులైన వారితో నాలోచించగా, భారత ప్రభుత్వంవారు తమ ప్రస్తుత విధానాన్ని మార్చుకొనే ధోరణిలో లేరని తెలుస్తున్నది. జాతీయ ప్రభుత్వం స్థాపన కావాలనిఇండియా కార్యదర్శిన్నీ, వేవెల్ ప్రభువున్నూ వారుంచే వారైనప్పటికిన్నీ, ముందు ముస్లింలీగుతో సాంఘిక పరిష్కారం కుదిరితేనే గాని, అసలు రాజకీయ సమస్య పరిష్కారం కాజాలదని వీరి అభిప్రాయం. (యు ప్రె)

పారిశ్రామికుల ప్రకటన

లండనులో సంచలనం

లండను, జూలై 17: కాంగ్రెసు కార్యసంఘ సభ్యుల విడుదలకోసం మోడీ, బిర్లా ఇత్యాదుల ప్రకటన ఇక్కడ సంచలనం కలిగించింది. మాజీ వైస్రాయి కార్యవర్గ సభ్యులుకూడా ఈ ప్రకటనను బలపరచడం చేత, దీనికి మంత ప్రాముఖ్యం వచ్చిందని అంటున్నారు. లేబర్ నాయకుడు సోరెన్సెన్ అభిప్రాయంలో, ప్రకటనలో నివేదించినట్లు ప్రభుత్వం ఇప్పుడుకూడా నిరాకరణ వైఖరి నవలంబిస్తే, ప్రతిష్టభన అంతం కావడం తమ కష్టంలేదని చాటుతున్నట్లే అవుతుంది. ప్రకటనకర్తలు చెప్పింది చాల సబబైనమాట అని సోరెన్సెన్ తెలియజేశాడు. ఒ. ప్ర. వి.

లోకోద్ధరణ సంఘం

ఇండియా వంతు రూ 10 కోట్లు

న్యూఢిల్లీ, జూలై 17: లోకోద్ధరణ సంఘమునకు భారతదేశము రూ 10 కోట్లకు పైగా తనవంతు ద్రవ్యమును సమర్పించునని తెలియుచున్నది. ఈ మొత్తమును సమర్పించుటకు కేంద్ర శాసనసభల సమ్మతిని ప్రభుత్వమువారు పొందదలంచియున్నారు. నవంబరుమాసంలో శాసనసభలు సమావేశమైనప్పుడు అప్పుడు యీ మొత్తమును గురించిన ప్రతిపాదన చేయబడును. (స్వ. వి.)

ఆర్థికనిధిలో ఇండియా భాగం

సర్ షణ్ముగంగారి అసంతృప్తి

బ్రెటన్‌వుడ్స్, జూలై 17: అంతర్జాతీయ ద్రవ్యమారకనిధిలో ఇండియాకు లభ్యంకాగల భాగం చాల అసంతృప్తికరమని సర్ షణ్ముగం చెట్టిగారు తెలియజేశారు. అంతర్జాతీయ బ్యాంకు ఏర్పాటు చర్చ జయప్రదంగా సాగుతున్నది.

రాజాజీసూచనలు: సిక్కుల ఆక్షేపణ

పెషావర్, జూలై 17: సిక్కులనవగండే, శిరోమణి అకాలీదళంతో ప్రస్తావించివిడే, సాంఘిక సమస్యా పరిష్కారం జరగదని కాంగ్రెసు యిదివరకు యిచ్చిన హామీకి రాజాజీ సూచనలు భంగకరమని నిన్న శిరోమణి అకాలీదళసభలో ఒక తీర్మానం చేశారు.

జిన్నా అడిగింది, సి. ఆర్. సూచించింది - రెండూ ఒకటే

హిందూమహాసభ మాజీ కార్యదర్శి రాజా మహేశ్వరదయాల్ గారి వివరణ

రాజాజీ సూచనలు జిన్నా కోరినవే అని రుజువుచేస్తూ "పయనీర్"లో రాజా మహేశ్వరదయాల్ నేటా (హిందూమహాసభ మాజీ కార్యదర్శి) ఇలా వ్రాశారు:

"1942 ఆగస్టు మాసంలో హిందూ మహాసభ వర్కింగు కమిటీ నియమించిన ప్రత్యేక సంఘం సామరస్యం కొఱకై జిన్నాగారితో సంప్రదింపులకు దిగినపుడు వారు సూచించిన ముఖ్యాంశము లివి:

(1) 1942 ఆగస్టు 30 వ తేదీన హిందూమహాసభ వర్కింగుకమిటీ ఆమోదించిన సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానాన్ని అంగీకరించడమైనది.

(2) కొన్ని ముఖ్యాంశములందు రాజీ కుదిరితే, ఇతర పక్షములతో కలిసి ముస్లింలీగు స్వాతంత్ర్యంకొరకై కృషిచేస్తుంది.

ఆ ముఖ్యాంశము లేవనగా: (అ) పశ్చిమోత్తరాన, ఈశాన్యాన ముస్లిము లత్యధిక సంఖ్యాకులైన ప్రాంతాలను ప్రక్కప్రక్కనే వుండే వాటిని కేటాయింపు చేయడానికి యుద్ధానంతరం ఒక కమిషను నియామకం కావలెను.

(అత్యధిక సంఖ్యాకులనగా నూటికి 51 కొదనీ, కనీసం నూటికి 55 వుండవలెననీ జిన్నాసాహెబ్ శ్యాంప్రసాదముఖర్జీగారికి సెప్టెంబరు (1942) లో తెలియజేశారు. హిందూమహాసభ ప్రత్యేకసంఘానికి ముఖర్జీగారధ్యక్షులు.)

(ఆ) ఆ ప్రాంతాలలో (పశ్చిమోత్తరాన, ఈశాన్యాన) అందరు కలిసి అభిప్రాయ ప్రకటన చేయడం ద్వారా జనవాక్యం నిర్ణయం కావలెను. ప్రత్యేక ప్రభుత్వంగల రాష్ట్రం కావలెనని మెజారిటీ నిర్ణయమైతే, ఆ విధంగా చేయవలెను. (ఇ) విడిపోయేపక్షంలో, హిందూస్థాన్‌లో గల అల్ప సంఖ్యాక ముస్లిముల ప్రత్యేకరక్షణల ప్రస్తావన రాకూడదు. రెండు రాజ్యములలోను వుండగల మైనారిటీల సంరక్షణకై ఉభయ ప్రభుత్వాలు పరస్పరం అంగీకారంతో ఒక పద్ధతిని ఆమోదిస్తవి.

(ఈ) పశ్చిమోత్తరానికి, ఈశాన్యానికి మధ్యరహదారి అడ్డంకి వుండరాదు. అంతా కలసి ఒకే ప్రభుత్వం క్రిందకు రావలెను.

(ఉ) సంస్థానాల సంగతి ఈసందర్భంలో లేరాదు.

(ఊ) స్వచ్ఛందంగా ఒక ప్రభుత్వ ప్రాంతంనుండి మరో ప్రభుత్వ ప్రాంతానికి వెళ్లేవారికి ప్రభుత్వసహాయం లభ్యంకావలెను. దానికి తగిన ఏర్పాట్లు జరగవలెను.

"ఇవి రాజాజీ సూచనలకు సరిగా సరిపోతున్నవి. 1940 లో ముస్లింలీగ్ తీర్మానంలో అడిగిన అంశములే రాజాజీ సూచనలలో వుండేవి.

రష్యా శృంఖలాలను తగిలించుకొనడం

విజయలక్ష్మి పండిట్ ఆక్షేపణ

కలకత్తా, జూలై 18: బ్రిటిషు సామ్రాజ్య శృంఖలాలను ఛేదించుచుటమని చెప్పుచు, మాస్కో శృంఖలాలను తగిలించుకొనబయత్నించుచున్న విద్యార్థిప్రపంచమునుయొక్క వైఖరి నాకు చాల ఆక్షేపణీయముగా కనబడుచున్నది. అని నిన్న అల్బర్ట్ కళాశాల జయంత్యుత్సవ సమయమున ఉపన్యసించుచు విజయలక్ష్మిపండిట్ గారు చెప్పిరి.

ఇంకను పండిట్ గారిట్లు చెప్పిరి: ఒక గొప్ప ఉద్యమములో శ్రద్ధగలిగిన బయత్నించుటలో ఆక్షేపణయు మేమియు లేదు. రష్యను ప్రశంసించుటలోనే కొందరికని తీసిపోను. ప్రపంచములో నిదివరకెన్నడును కని వినియెరుగని నూతన పరిణామములు రష్యాలో జరుగుచున్నవి. ఐనప్పటికి దేశ సంప్రదాయములను, సంస్కారమును కదలిపెట్టి యేదేశము నిజముగా అభివృద్ధి కాజాలదని నా అభిప్రాయము. భారతదేశ పరిస్థితులను భారతదేశము యొక్క భూత భవిష్యత్ వర్తమానములను మనము నందిడుకొని యువకులు భారత స్వాతంత్ర్య సమస్యను విచారింప వలెనని కోరుచున్నాను. ఇందు విషయమున మనము ప్రపంచమునందలి యితర దేశముల సహాయము కైకొనవచ్చును."

"దేశవిభజనకు సిద్ధాంతరీత్యా అంగీకరించుట గనుక నేనుగానీ, హిందూమహాసభగానీ జిన్నా ప్రతిపాదనలను ఆమోదించలేకపోతిమి.

"కాని 1942 డిసెంబరులో అలీఘాఢ్‌లో జరిగిన అఖిలపక్షమహాసభలో నేను వీటిని స్పష్టగా చదివి వినిపించాను. రాజగోపాలాచారిగారికి వీటి ప్రతి నొకదానిని ఇచ్చాను.

"ఆ ప్రతినే 1943 మార్చిలో మహాత్మునికి రాజాజీ చూపించి, ఆయన అంగీకారాన్ని పొందారు. 1943 మార్చి 26 వ తేదీన రాజాజీ నన్ను ఢిల్లీకి పిలిపించారు. ఒక మిత్రునిద్వారా నేను మళ్లీ జిన్నాగారితో సంప్రదింపు ఆరంభించాను.

"కాని, 1942 సెప్టెంబర్‌లో తాము చేసిన సూచనలనే జిన్నాగారు ఆమోదించడానికి నిరాకరించారు. నాకు నిజంగా చాలా ఆశ్చర్యం కలిగింది"

తూర్పు ప్రష్యా పరిసరాలలో యుద్ధం

లితువేనియా ప్రధాననగరానికి 14 మైళ్లలో సోవియటు సేనలు

మాస్కో, జూలై 17: తూర్పు ప్రష్యా పరిసరాలలో ఎర్రసైన్యం పోరాడుతున్నట్లు నమ్మబడుచున్నది. అయితే దేశపటము ప్రకారం చూస్తే అసలు రీచ్ సరిహద్దుకు 40, లేక 45 మైళ్ల సమీపంలో రష్యనులు ఉన్నారు. కొన్ని అగ్రసేనలు మాత్రం కొన్నిచోట్లలో రీచ్‌పాలి మేరలకు అనతిదూరంలో నేయున్నవని నమ్మవచ్చును.

యుద్ధానికిపూర్వ లితువేనియా ముఖ్యపట్టణమైన కోవ్నో వెలుపలి రక్షణలపై సోవియటు శతఘ్నులనుండ్లు పడుతున్నయి సోవియటు బలాలు యీ నగరానికి 14 మైళ్లచేరువలో నున్నవి.

నేటిరాత్రి సోవియటు ప్రకటన యిలా దడపుతోంది: జూలై 17 వ తేదీని ఓపోచ్కా పశ్చిమ నైరుతి దిశలలో మనసేనలు ముందుకు సాగి కొలిసిన్ రంగాన పెజెజ్ అను జిల్లా కేంద్రాన్ని పట్టుకొన్నయి. పెజెజ్ పట్టణం మాస్కో, రీగా, సాక్రపు పాలోట్స్కా రైల్వేమార్గాలలో జంక్షను అయియున్నది. అక్కడికి లాట్వియా సరిహద్దు 9 మైళ్లలో నున్నది.

డ్రిస్సా ఉత్తరాన ఎర్రసైన్యం పురోగమిస్తూ విటెబస్కు ప్రాంతంలోని ఒస్వయా అను జిల్లా కేంద్రమును 80 జనావాసములను ఆక్రమించుకొనెను. అలిటస్ ప్రాంతాన సోవియటుదళాలు నీమెన్ నది పశ్చిమతీరాన తమ నదీస్థావరాన్ని విస్తరింపజేసి 20 పైగా జనావాసములను పట్టుకొన్నాయి. బ్రెస్టులిటాస్కు రంగంలో ప్రజాని, పెర్షావు పట్టణాలు రష్యనుల వశమైనవి.

నీమెన్ శ్రేణి శిథిలమౌతున్నది

తూర్పు ప్రష్యాను కాపాడే నీమెన్ నది శ్రేణిని పదిలముగా నుంచుకొనటానికి జర్మనులు అదనపుబలాలతో పోరాడుతున్నప్పటికీ వారు తమ స్థావరాలను పరుటపరుచుకొనుటకు ముందుగనే రష్యనులు దెబ్బతీసి ఆ శ్రేణిని విచ్ఛిన్నంగావిస్తున్నారు. ఎర్రసైన్యం తూర్పు ప్రష్యాకు తూర్పునుండియు, ఆగ్నేయము నుండియు పురోగమిస్తున్నది.

లాట్వియాకు తూర్పు పరిసరాలలోని శత్రు రక్షణలను రష్యనులు అతి త్వరలో ధ్వంసంచేస్తూ ఉండబట్టి బాల్టిక్‌లో కూడా జర్మనుల పరిస్థితి మరింత హీనమగుచున్నది రాయిటరు.

ఈ ఏడాదే యుద్ధం ముగుస్తుంది

మాంటుగామరి సేనాని ప్రకటన

లండను, జూలై 17.— మాంటుగామరి సేనాని సోమవారంరాత్రి బి. బి. సి. బ్రాడ్‌కాస్టులో ఇల్లా చెప్పాడు. మిత్రసేనలు గట్టిగా పనిచేస్తే ఈ ఏడాదే యుద్ధం ముగుస్తుందని చెప్పాడు. జర్మనీ ఈ ఏడాదే యుద్ధం లోంచి తెగగలదని ఇంకా నాకు విశ్వాసం. రష్యనురథం జర్మన్నాగుడి రథంలా తరలివస్తోంది అంతా సక్రమంగానే నడుస్తోంది అయినా జర్మనుయోధుడు ఆత్మరక్షణ బాగా తెలిసిన యోధుడని మీకూ నాకూ తెలిసిన విషయమే.

ముస్లింలీగు కార్యవర్గసభలో చర్చించుట అభ్యంతరం

లాహోరు, జూలై 18: అఖిలభారత ముస్లింలీగు కార్యవర్గము జూలై 29 తేదిని లాహోరులో సమావేశమగును. అప్పుడు ఆ సమావేశంలో రాజాజీ సూచించిన సమాధానమరతులను గూర్చి తన అభిప్రాయములను జిన్నాగారు విపదస్తారని తెలియుచున్నది.

రాజాజీ సూచనలను లీగు కార్యవర్గము వారి యెదుట నివేదించి వలసినదిగా జిన్నాగారిని కోరుచు వారికి గాంధీజీ స్పష్టంగా వ్రాసినప్పటి తప్ప వర్కింగు కమిటీ సమావేశములో దానిని చర్చించుటకు వారుసంకల్పించరని తెలియుచున్నది రాజాజీ పంపినసూచనలు తాము కూడా చూచితిమనిమాత్రము కార్యవర్గము సభ్యులవారచర్యలో లాంఛనంగా నమోదు చేయవచ్చును.

మరికొన్ని తీర్మానాలు

న్యూఢిల్లీ, జూలై 17: రాబోవు ముస్లింలీగ్ కౌన్సిల్ సమావేశంలో లాహోరీగారి తీర్మానంగాక మరొక తీర్మానం చర్చకు వస్తుంది. సాజ్ పాహెబ్ దాని ప్రతిపాదకులు. దాని సారాంశము: హిందువులు ముస్లిములు కలిసి హిందూస్థాన్, పాకిస్థాన్ రెంటిద్వారా సంపూర్ణస్వాతంత్ర్యం కొరకై కృషిజేయవలెను. అయితే వీటికి ఒక అడ్డంకి ఏర్పడివున్నది. ముస్లిములు అత్యధిక సంఖ్యాకులైన రాష్ట్రములందు ముస్లిముల స్వయం నిర్ణయాధికారాన్ని కాంగ్రెసు గుర్తించలేదు. గుర్తించనని కాంగ్రెసు నాయకులు అటూ అనేక తీర్మానాలను ఉల్లంఘిస్తున్నారు. కొంత గందరగోళం ప్రబలివున్నది. అందుచేత గాంధిగారు స్పష్టంగా ముస్లిముల స్వయం నిర్ణయాధికారాన్ని ఆమోదిస్తూ కాంగ్రెస్ పక్షాన ఒక ప్రకటనచేయవలెను. అందుమీదట గాంధిగారితో సంప్రదింపులకు పూనుకొనడానికి ఈ సభవారు జిన్నాగారికి అధికారమిస్తున్నారు.

పాకిస్థాన్ విషయమై గల అపోహలు తొలగించి, ముస్లింలీగ్ నిజమైనదని చూపజేటంయకు ఇంగ్లాండు ఒక డెప్యుటేషన్ పంపవలెను మరొక తీర్మానం చూస్తున్నది ఈ రాయబారవర్గంవారు అమెరికా, యూరప్ ముస్లింరాజ్యములను సర్దుబాటుచేయవలెనని కూడా తీర్మానం తెలియజేస్తున్నది.

కావలెను

విజయనగరము, మహారాజావారి యలిమెంటరీస్కూలుకు సెలకు రు 18/- లమీద ఒకసంవత్సరమునకు సెకండరీగ్రేడ్ టీచర్లు కావలెను.

ఎస్. పురుషోత్తం,
ప్రిన్సిపాల్,
మహారాజా కాలేజి,
విజయనగరం.

టెండరు

పైనమకూరు పంచాయతీలో బందరు

కాలువమీద 21/1-620 మైలువద్ద ఆర్చి వంతెన (ఖరీదు రూ. 46,600/-) కట్టుటకు 1-8-44 తేదీ పగలు 12.30 గంటలవరకు టెండర్లు జిల్లాబోర్డు యింజనీయరుగారివద్ద లేకలపూడిలో వున్నవారి ఆఫీసులో తీసుకొనబడును. ప్లానులు టెండరుఫారము రు 6/- ల ఖరీదుకు చిలకలపూడిలో కృష్ణా జిల్లాబోర్డు యింజనీయరు ఆఫీసు మేనేజరు వద్ద దొరకును.

బషీర్ అహమ్మద్,
జిల్లాబోర్డు యింజనీయరు, కృష్ణా

ఎలక్షన్ ప్రకటన

శ్రీ పార్థసారథిస్వామి దేవస్థానము, తిరువల్లిక్కేణి.

ఈ క్రింద కనుపఱుపబడినవారు తత్కాలము ఖాళీగానున్న (బ్రాహ్మణేతర ఆర్యవైశ్యేతర) ధర్మకర్తాస్థానము ఒకటిని; బోర్డుమెంబరుల స్థానములు రెంటికిని అపేక్షకులు.

ధర్మకర్తాస్థానమునకు

(1) శ్రీ C. R. జగన్నాథపిళ్లై, 27, నల్లతంబియుదలి వీధి, తిరువల్లిక్కేణి. (2) శ్రీ P. జానకిరాం ముదలియార్, 197, లాయిడ్సురోడు, రాయపేట. (3) శ్రీ T. K. రాజగోపాలముదలియార్, 1/2, నాగోజిరావువీధి, తిరువల్లిక్కేణి. (4) శ్రీ N. వేంకటకృష్ణమనాయుడు, 16, చిన్నమసూదీ వీధి, చెన్నపురి.

బోర్డు మెంబరుస్థానములకు

(1) శ్రీ K. E. కృష్ణస్వామి అయ్యంగారు, 66, ఉత్తరగుంటవీధి, తిరువల్లిక్కేణి (2) శ్రీ C. పార్థసారథినాయకర్, 90, పెద్దవీధి, తిరువల్లిక్కేణి (3) శ్రీ A. రంగనాథముదలియార్, 13, పెద్దవీధి, తిరువల్లిక్కేణి (4) శ్రీ K. C. శేషగోపన్, 51, తొండశింగపెరుమాళ్ కోయిల్ వీధి, తిరువల్లిక్కేణి. (5) శ్రీ A. శ్రీనివాసులుశెట్టి, 12, తాండవరాయముదలి వీధి, తిరువల్లిక్కేణి. (6) శ్రీ E. R. శ్రీరంగాచారి, 18, దక్షిణమాడవీధి, తిరువల్లిక్కేణి (7) శ్రీ వి. వరదాచారి, 9, వాసుదేవపురము, తిరువల్లిక్కేణి.

2. నియమన కౌనితములు 19-7-44, బుధవారము సాయంకాలము 6 గంటలకు బోర్డువారిచే పరిక్షింపబడును.

ఆ. ఇళైయాళ్వారునాయుడు,
సెక్రెటరి.

సూపర్వైజర్ బోర్డు ఆఫీసు, 17-7-1944.

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు

అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "జెస్టక్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మేలుకువరాదు. రెండుగంటలలోపుగా మేలు కోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇది హాని చేయదు.

"జెస్టక్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. జెస్టక్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు.

8 (2-69)

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

నెరసిన వెంట్రుకలకు పరమౌషధము

KALA TEL (Regd.)

కాలా తేల్ (రిజిష్టర్డు)

భారతీయ వనౌషధులతో శాస్త్రీయపద్ధతులమీద చేయబడినది. తెల్లవెంట్రుకలను సరిచేయగల పుష్కలమైన ఔషధము. ప్రధానంగా వాడితే రుచుళ్ళనుంచి నల్లని క్రొత్తవెంట్రుకలు యెదుగునవి. ప్రమాదకరమైన రసాయనికము లేవీ లేవు. వెంట్రుకలను రాలకుండా చేస్తుంది. సీసా 1-కి రు. 2-0-0 మాత్రమే పోస్టేజి వేరు. వర్తకులందరివద్దనూ దొరకును. తాజాలు ఇండ్లదుకాణాలలో వ్రాయుము.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
ఢిల్లీ కెమికల్ అండ్ పెర్ఫ్యూమరీ వర్క్స్,
నుక్తార్ మండి, లాహోర్.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆషాఢ బ॥ చతుర్దశి 1944 సం॥ జూలై 19 బుధవారం

బు॥ చతు॥ ప 10-31 అర్ధరా॥ ప 8-42 వర్జ్యం రా॥ 9-18 మొ 10-58 వ.

బ॥ అమా॥ జూలై 20 గురువారం

గు॥ అమా॥ ప 10-59 పున॥ ప 9-50 వర్జ్యం సా॥ 6-22 మొ 8-4 వ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆషాఢ బ॥ చతుర్దశి

బుధవారము

ప్రత్తిధరల నిర్ణయం

ప్రభుత్వమువారు 1944-45సం. మున ప్రత్తిక్రయ విక్రయములకు కనీస-గరిష్ఠధరల నిర్ణయించి ప్రకటించిరి. ఈప్రకటనవలన జరిలా మొదలగు మేలురకముల ప్రత్తికి రు 550 ల వరకును గరిష్ఠధర నిర్ణయింపబడెను. కొన్ని విదేశీయ రకముల ప్రత్తికి ఇంతకంటెనుగూడ అధికమగు వెలయే అంగీకరింపబడెను. ఈ గరిష్ఠధరలలో చాలభాగము ఇంచుమించు గత వత్సరపు ధరలే నిలపియుంచబడెను. కాని, కనీసధరలు మాత్రము జరీలాకు రు 350 లుగ నిర్ణయింపబడెను. అనగా ఇది గత వత్సరపు కనీసధరలకంటె రు 50 లు తక్కువ. కనీసధరలకును, గరిష్ఠధరలకును ఇదివరకు రు 150 లు వ్యత్యాసముండెను. కనీసధరల నింకను తగ్గించుటవలన ఇపుడా భేదము రు 200 లవరకు హెచ్చింపబడినది. మరికొన్ని రకములకు గరిష్ఠ ధరలు నిర్ణయించిరి గాని కనీసపు ధరల ననలే నిర్ణయింపలేదు.

ప్రభుత్వమువారు నిర్ణయించిన గరిష్ఠధరల గురించి ఏ విధమగు ఆక్షేపణయు నుండునని తలంపము. ప్రత్తిధరలా రేటులయందు నిలచుచో, రైతులు తమ సరకునకు సరియగు ప్రతిఫలమునే పొందగల్గుదురు. కాని, కనీసధరల విషయము మాత్రము అట్లుగాదు. ఇవి, గత వత్సరపు వెలలతో పోల్చినయెడల నూటికి 50 వంతులైనను లేవు. ఏకారణముచేగాని ప్రత్తిధరలు ఇంకను పడిపోయి, రైతు తనసరకును 'కనీసపుధర'కు విక్రయించుకొనవలసి వచ్చుచో, చాల నష్టపడవలసి వచ్చును; ఇట్లనుట యం దేవిధమగు అతిశయోక్తిగాని లేదు. తాను నిర్ణయించిన కనీసపు ధరల క్రింద; ఖర్చులుపోను రైతునకుమిగులునది "అత్యల్పమ"ని ప్రభుత్వమువారు తమ ప్రకటనయందే అంగీకరించియుండిరి. ప్రభుత్వమువారి లెక్కల ప్రకారమే రైతునకు లభించు లాభము అత్యల్పమని దేలినపుడు, ఆచరణయందు వ్యవసాయఖర్చులు విపరీతముగ పెరిగిపోయిన ఈ రోజులలో రైతునకు నిజముగ లభించు లాభము ఇంచుమించు శూన్యమని చెప్పవచ్చును.

అన్యాయమగు ఈ నిర్ణయమును సమర్థించుకొనుటకు ప్రభుత్వమువారు రెండు కారణముల దెలిపియుండిరి. వానిలో ప్రత్తి ధరలు కనీసపుమట్టమునకు తగ్గకపోవచ్చునను దొకటి. గత 12 మాసములుగ ఈ దేశము నందలి ప్రత్తి ధరల మార్పుల గమనించినచో నిట్టి అభిప్రాయమున కెట్టి అవకాశమును లేదు. 1943 వత్సరము మే నుండి రు రు 600 లలో నున్న ధర క్రమముగ తగ్గుటకు ప్రారంభించి, కొలదిమాసములుగ రు 400 ల సమీపమున నూగులాడుచున్నది. అంతకంటె తగ్గ నీయమని ప్రభుత్వము వారదివరకు హామీ చేసియుండుటచేతను, ఆ హామీని పురస్కరించుకొని ప్రభుత్వమువారు తామే ఆ ధరకు ప్రత్తి కొనుటకు ప్రారంభించుటచేతను అంతవరకైన నిలచినది. లేనిచో ఇంకను తగ్గిపోయెడిదని భావించుట తప్పుగాదు. ప్రభుత్వమువారిపుడీ కనీసపు ధరను రు 400 లనుండి రు 350 లకు తగ్గించుటవలన, ప్రత్తిధర క్రమముగ నీ కనీసపు ధరల మట్టమునకు దిగుననియే భావించవలసియున్నది. అందుచే ప్రభుత్వమువారు ప్రత్తి కనీసపు ధరల నింతతక్కువగ నిర్ణయించి రైతులకును, వ్యవసాయ పరిశ్రమకును ఘోరమగు అన్యాయము గావించిరని చెప్పక తప్పదు.

ప్రస్తుతము ప్రజలకు ఆహార పదార్థము లెక్కువ గావలసియున్నవనియు, రైతులుప్రత్తిపైరును మాని ఆహారపైరుల సాగునకు తమ భూమి నుపయోగించునటుల చేయుటకు గాను, బుద్ధిపూర్వముగనే ప్రత్తి కి తామీ స్వల్పధరల నిర్ణయించితిమనియు ప్రభుత్వమువారు మరియొకకారణమును గూడ వెల్లడించిరి. ప్రతి రైతును లాభకరమగు పైరులను సాగుచేయుదలచుట సహజము. ఆహారధాన్యముల సాగును ప్రోత్సహించుటకు ప్రభుత్వమువారు నిజముగ నుద్దేశించిన యెడల, రైతులకుఅదనపుసౌకర్యములొసగియు, సరియగువెలల రాబట్టియు రైతులు తమంత దాముగ నాహారధాన్యముల సాగుచేయునటుల చేయవలెను. అది ప్రభుత్వమునకు గౌరవ ప్రదమగు పద్ధతి. అంతియగాని, ఇతర పంటలకు ధరలేకుండ చేసి, నష్టపరచి, రైతుల నికగత్యంతరములేక ఆహారధాన్యముల సాగునకు మరలు నటుల చేయుట కంటె అక్రమమగు చర్యయుండదు. ప్రజలయందన్ని వర్గముల అభివృద్ధిని కాంక్షింపవలసిన ప్రభుత్వము ఇట్టి పద్ధతి ననుసరించుట గర్హ్యము.

ప్రభుత్వమువారు రైతులకొనర్చినఅన్యాయమింతటితో ముగియలేదు. వారిప్రకటనలో కొన్ని రకముల ప్రత్తికి గరిష్ఠధరల నిర్ణయించిరి కాని కనీసధరల మాత్రము నిర్ణయింపలేదు. అనగా వీని ధర పెరుగుట ప్రభుత్వమునకిష్టములేదు. కాని ఎంతవరకైనను పడిపోవుట ప్రభుత్వమువారి అభిమతమన్న మాట. ఆ రకముల సాగుచేయు రైతులకు ప్రభుత్వమునుండి ఏ విధమగు రక్షణయు నుండదు. సామాన్యముగ నీటి సారుదల సౌకర్యము లేమాత్రమును లేని మెరక భూములలో సాగుచేయబడు దేశీయ ప్రత్తి రకములను ప్రభుత్వమువారిట్టి చర్యకు గురిచేసిన విషయము గమనింపదగియున్నది. ఈరకముల సాగుచేయు భూములు ఆహారధాన్యముల సాగునకు అనుకూలపడవు. కనుక ఆ భూములలో ప్రత్తిసాగును నివారించుచో సదరు భూమి ఆహారధాన్యముల సాగునకు పయోగించునని చెప్పుటకు గూడ వీలులేదు. అట్టిచో వీనికి కనీసధరల నిర్ణయింపకపోవుట యందు ప్రభుత్వచర్య ఎంత అసమర్థనీయమో వేరుగ చెప్ప నక్కరలేదు.

'కేసరి' పాఠశాల

మైలాపూరులోని కేసరి తెలుగు పాఠశాలలో ఉన్నత తరగతులు ప్రవేశపెట్టుటకు అధికారులు అనుమతించినారు. ప్రజా వసరములను గుర్తించి ఇంకటనైనను తమ నిర్ణయమును మార్చుకొని నందులకు ప్రభుత్వము వారి నీ, పాఠశాలా నిర్వాహకును అభినందించుచున్నాము. అనివార్యములైన కారణముల చేత పాఠశాలలో ఉన్నత తరగతులు ప్రారంభించుటకు కాల విలంబము జరిగినను, దానిని గమనింపక ఆంధ్రులు తమ బిడ్డలను పాఠశాలయందు చేర్చవలెనని నిన్న కార్యదర్శి చేసిన విజ్ఞప్తిని గమనింపగోరెదము. ఈ పాఠశాల అచిరకాలములో హైస్కూలు వరకు అభివృద్ధికావలెనని ఆశించుచున్నాము.

కొందిశీకులకు ప్రభుత్వ ద్రవ్య సహాయము

ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 17: కొందిశీకులకును, శత్రు ఆక్రమిత దేశములయందు డిటెయిను చెయబడిన బ్రిటిషు, భారతపౌరుల ఆశ్రితులనును ద్రవ్య సహాయముచేయు స్కీమును 1945 సం॥ మార్చి అంతమువరకు సాగింప ఇండియా ప్రభుత్వమువారు నిశ్చయించిరని ఒక ప్రకటన తెలుపుచున్నది.

నెలకు 150 రూ. కంటె యెక్కువ ఆదాయము లేని కొందిశీకుల యొక్కయు ఆశ్రితుల యొక్కయు, అలవెన్సులను హెచ్చించుటకు గూడ ప్రభుత్వమువారు నిశ్చయించిరి. 150-200 రూ మధ్య ఆదాయముకలవారి విషయమున పెద్దవారి అలవెన్సులో మార్పేమియు లేదు. కాని పిల్లలకిచ్చు అలవెన్సును 9 రూ నుండి 11 రూ వరకు హెచ్చిరి. ఈ మార్పులు 1944 సం॥ జులైనుండి అమలులోనికి వచ్చును. అ. ప్రె.

బిషణ్‌పూర్ యుద్ధం

కొన్ని మిత్ర విజయాలు

కాండీ, జులై 17: ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన ఇల్లా చెబుతోంది: పెద్ద ఫిరంగి యుద్ధం అయ్యాక బిషణ్‌పూర్ దక్షిణాన 5 మైళ్లలో వున్న ఖురాగ్రామం మిత్రవశమైంది. లోటస్ సరస్సు ఒడ్డునున్న ఒక గ్రామంకోసం గత వారము యుద్ధం జరిగింది. శత్రుధరం జామా చాలా పట్టుపడింది. ఉఖ్రుల్ ప్రాంతాల్లో నదికి, మన సేనలకు మధ్య చిక్కుపడ్డ శత్రుసేనలో చాలామంది సైనికులు కనిపించటంలేదు. 80 మంది చచ్చిపోయారు. మిట్కినా ఆగ్నేయభాగాన మిత్రసేనలు కొంచెం పురోగమించినయి. మోగాంగ్‌కు 18 మైళ్లలో చిండిట్లు ఒక కొండను పట్టుకున్నారు.

సెంటులోలో అమెరికా సేనలు

(1-వ పేజి తరువాయి)

అమెరికనుసేనలు పూర్తి యుద్ధం చేయనని రెండుసార్లు జర్మన్లు తిరగదాడిచేసి, హింస పెట్టేటప్పటికి అమెరికను అగ్రసేనలు తిరిగివచ్చినయి ఇప్పుడు పూరి వెలుపల నిలబడివున్నాయి.

ఒకగ్రామం శత్రువశం

ఐజెన్‌హోవర్ కార్యాలయ ప్రకటన ఈ విధంగావుంది: జెహోమిట్‌పాట్ పెబట్టు దక్షిణాన మిత్రసేనలు ముంద జవేసినయి. లోజన్, ది దాటి అగ్రసేనలు జెడుతున్నయి. కాపియిల్ మనవశమైంది. ఇక్కడికి మూడుమైళ్లలో పశ్చిమాన వున్న నోయర్స్‌లో తీవ్రంగా శత్రువులు ఎదిరిస్తున్నారు. ఎస్కెన్‌గ్రామం మిత్రులు పోగొట్టుకున్నారని ఓడాన్ రంగ విలేఖరి వ్రాస్తున్నాడు. ఎవర్నే రంగంలో 2½ మైళ్ల రంగంలో 800 గజాలు మిత్రసేనలు ముందంజవేసినయి. 113 కొండపైకి బ్రిటిషు సేనలు యెక్కినయి. సెయింటులో తూర్పున 400 గజాలు అమెరికనుసేనలు ముందుకు పోయినయి. 112, 113 ఎస్కెన్‌గ్రామ ప్రాంతాల మహోగ్రంగా యుద్ధం సాగుతోంది. ఎట్లాయినా మన శ్రేణుల భగ్నం చెయ్యాలని శత్రుల ప్రయత్నం.

జర్మను ప్రకటన

శేన్ వైరృతిన మిత్ర సేనలు అన్ని బలాలను కూర్చుకొని పెద్ద దాడి ప్రారంభించినవనీ, కొన్ని ప్రాంతాల చొచ్చుకు వచ్చినవనీ జర్మను ప్రకటన చెబుతోంది.

మిత్రసేనలు ఆర్నోనదిని దాటెను

ఇటలీలో శత్రు ప్రతిఘటన ఎక్కువైనది

లండను, జూలై 17: మిత్రసేనలు ఆర్నోనదిని దాటాయని రోము నుండి అసోసియేటెడ్ ప్రెస్ వార్త తెలుపుతోంది.

ఇటలీలో మిత్రసేనలు తమదాడులు సాగిస్తూ అన్ని రంగాలలోను ముందంజవేశాయి. మధ్యభాగమున అరెజ్జో పట్టణాన్ని ఆక్రమించాక మనదళాలు ఉత్తర పశ్చిమోత్తర దిశలలో అనేకమైళ్లు పురోగమించాయి.

అరెజ్జోపశ్చిమాన అష్టమసేన పలుమైళ్లు ముందుకు సాగి, సివిటెల్లా, బ్రాడియా, అగ్నానో, అంబ్రా అను పట్టణాలను పట్టుకొనెను

టైబర్ లోయకు తూర్పు పడమర దిశలలో బలమైన శత్రు ప్రతిఘటనను మనవారు జయించి కొద్ది ప్రదేశమును, లిప్పియా కోగ్రామమునుపట్టుకొన్నారు. ఆగ్నోనదివైపు దాడి సాగిస్తున్న అమెరికన్ సేనలు పలు శత్రుదాడులను తిరుగగొట్టి లాగెంజానా అను పట్టణాన్ని, అనేక గ్రామాలను ఆక్రమించాయి. అమెరికన్ పదాతిదళాలు లెగ్‌హారన్‌కు అయిదు మైళ్ల చేరువలో వున్నయి. అందువల్ల ఆ పట్టణానికి ఉపద్రవం హెచ్చినట్లు పెంచవచ్చును. బొగ్గి బొన్సిరంగాన శత్రువు సాగించిన భీకరమగు తిరుగుదాడులు వానికే అపారనష్టంతో తిరుగగొట్టబడెను. ఆ పట్టణం ఫ్రెంచి దళాలవశంలోనే ఉంది.

జర్మన్ ప్రకటన

అరెజ్జోపట్టణాన్ని జర్మనులు గోల్పోయినట్లు జర్మను వార్తాసంఘం యీ దినం తెలిపెను.

సామ్రాజ్య దేశాల సన్నిహితత్వం

కర్టిన్ ప్రకటన

కాన్‌బెర్రా (ఆస్ట్రేలియా), జూలై 17: పార్లమెంటులో నేడొక ప్రకటనలో ప్రధానమంత్రి కర్టిన్ ఇట్లనెను:

"సామ్రాజ్య దేశాల ప్రస్తుత సంబంధం సంతృప్తికరంగా వున్నదని కెనడావారితో నే నేకీభవించను. ఇంకా సన్నిహితత్వం అవసరం. వివిధదేశాల ప్రధానమంత్రులు, ఇతర మంత్రులు, ఆఫీసర్లు పలుమారు సమావేశమై సమస్యల చర్చించవలెను."

అడ్మిరల్ షిమాదా

లండను, జూలై 17: జపాను మంత్రిమండలి సభ్యుడు, నౌకాదళాధిపతిగా వుండిన అడ్మిరల్ షిమాదాను ఉద్యోగం నుంచి విరమింపజేసినరని ఖండాంతర (జపాను) వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

బర్మింగ్‌హామ్ పోస్టువ్యాఖ్య

బర్మింగ్‌హామ్, జూలై 17: గాంధి ప్రకటనలో కొత్త సంగతి ఏమీలేదనీ, వైస్రాయిని పునర్విచారణకు పురికొల్పే అంశం అందులో ఏమీ లేదని "బర్మింగ్‌హాం పోస్టు" వ్యాఖ్యానించింది.

కార్డు చేరుటకు 22 మాసములు పట్టెను

గోరఖ్‌పూరు, జూలై 17: ఒక పోస్టు కార్డు గోండానుండి, ఒక మైలుదూరమున మాత్రమే యున్న గోరఖ్‌పూరు చేరుటకు 22 మాసములు పట్టెను. ఈ కార్డును గోండా జిల్లాయందలి ఒక బ్రాంచి పోస్టాఫీసులో 1942 సం॥ము సెప్టెంబరు 12 వ తేదిన వేసినట్లు కనబడుచున్నది. 1944 సం॥ము జులై 15 తేదిన అది గోరఖ్‌పూరు నందలి భారతీయ సుగంధ బందర్‌వారికి చేరెను. (అ. ప్రె)

శ్రీ సి. రాజగోపాలాచారి

పూనా, జులై 17: శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేటి ఉదయము పంచగనినుండి యిచ్చటికివచ్చి నేటిమధ్యాహ్నము మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుకు బయలుదేరి వెళ్లిరి. అ. ప్రె.

ఇన్‌ఫర్‌మేషన్ ఆఫీసరు

భారతప్రభుత్వప్రధాన ఇన్‌ఫర్‌మేషన్ ఆఫీసరు జి. నటరాజన్‌గారు సెలవుపై వెళ్లినందున వారి స్థానే డిప్యూటి ఇన్‌ఫర్‌మేషన్ ఆఫీసరు యస్. ఏ, జవాడ్‌గారు నియమించబడిరి.

దేశవిభజన ప్రతికూలురనభ

కలకత్తా, జూలై 16: బెంగాల్, భారతదేశ విభజనకు ప్రతికూలురైనవా రెల్లరు త్వరలో అఖిల వంగరాష్ట్ర మహాసభలో సమావేశం కావడానికి ఏర్పాటు జరగవలెనని నేడు శాస్త్రి హిందూసభ సమావేశంలో తీర్మానించడమైనది.

ప్రజావసర సామగ్రి సప్లయిలు

పెద్దనగరాలలో సంజాయిషీ ఉద్యోగులను నియమిస్తారు

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, జూలై 17: కొనుబడిదారుల కేంద్రసమావేశము నేటి ఉదయం ఢిల్లీలో ప్రారంభమైనది. పలువిధములైన సరకుల విషయములో ప్రభుత్వమువారు జారీచేసిన కంట్రోలు ఉత్తరువుల గురించి యీ సభవారు తమ అభిప్రాయము తెలియజేయవలసినదిగా సభ్యులు కోరబడెదరు. ఇత్తడి పాత్ర సామగ్రులు వగైరా తయారుచేయుటకు సెప్టెంబరు మాసాంతమువరకు 2600 టన్నుల ఇత్తడిలేక సప్లయిచేయబడును.

పెద్దనగరములలోను అనేక ముఖ్యమైన వ్యాపార కేంద్రములలోను సప్లయి వ్యవహారముల గూర్చిన సంజాయిషీ వివరములను తెలియజేయు నిమిత్తమై సంజాయిషీ ఉద్యోగులను కార్యాలయమును ఏర్పాటుచేయు విషయమై యీ సభజారు తమ అభిప్రాయములను తెలియజేయ వలసినదని కోరబడెదరు.

బొమ్మధ్రవ్యములను సుమారు 3608 టన్నుల సరకును విదేశాల నుండి గవర్నమెంటువారు యీ 1944 సం॥లో తెప్పిస్తారు. ఇవిగాక మామూలు మందుల వర్తకుల నిమిత్తము 7 వేల టన్నుల మందుల సరకు (పేటెంటు మందుల సహా) తెప్పించబడును. ప్రభుత్వమువారు స్వయంగా తెప్పించుకొను మందుల సరకులను కూడా సాధారణ వర్తకులకు కంట్రోలుకేటు చూ॥ సప్లయి చేయబడును.

ఎలెక్ట్రిక్కు దీపాలకొరకైన బల్బులు (గాజుబుడ్లు) ప్రభుత్వమువారికి వచ్చే సప్లయిలో నూటికి 27 వంతు జనసామాన్య వినియోగానికి యివ్వబడును

వ్యవసాయపు పనిముట్లు కొరకును, ప్రజల వినియోగార్థమైన అనేక యితర సామానుల కొరకును ఆయా ప్రాంతాలలో ఉండే డిప్యూటీ కమిషనర్ల ద్వారా ఇనుము ఉక్కు కంట్రోలరుల ద్వారా ఇనుము ఉక్కు చాలా ఎక్కువగానే సప్లయి చేయుటకు ఏర్పాట్లు చేయబడెను. 1944 సం॥లో 176100 టన్నుల ఇనుముఉక్కు సప్లయి చేయవలెనని నిర్ణయింపబడెను కాని, యీ మొత్తము 300,000 టన్నుల వరకు 1945 సం॥లో హెచ్చింపబడును.

కిరసనాయిలు

1-10-44 తేదీనుంచి 6 మాసాలకు కావలసిన కిరసనాయిలు ఖర్చును ఇండియా ప్రభుత్వము లెక్కచేసియున్నారు. ఈ లెక్కలను బట్టిచూడగా ప్రస్తుతం దేశంలో ప్రజావినియోగార్థం ఉన్న సరకును తగ్గించవలెనని ప్రభుత్వమువారి సంకల్పమైయున్నది.

నిప్పుపెట్టెలు

1944 సం॥లో ప్రజావినియోగార్థం మాసం 1 కి 25000 నిప్పుపెట్టెల బంగీలను సప్లయిచేయుటకు నిర్ణయించారు. ఈ మొత్తమును 32000 బంగీలకు హెచ్చించవలంచిరి.

కాగితాలు

అన్నిరకాల కాగితాలకున్నూ ధరల కంట్రోలును ప్రభుత్వమువారు వర్తింపజేయదలంచియున్నారు.

సబ్బు పరిశ్రమ

సబ్బుల పరిశ్రమకు సహాయము చేయుటకై సింహళమునుండి 6,5000 టన్నుల ఎండు కొబ్బరిని తెప్పించుటకు గవర్నమెంటువారు నిర్ణయించిరి.

ఇకముందు నుండియు ఎండుకొబ్బరి ధరను, కొబ్బరినూనె ధరను గవర్నమెంటువారు కంట్రోలు చేయదలంచిరి. సబ్బు బిళ్లల ఫ్యాక్టరీలకు కావలసిన కాస్టిక్ సోడా పూర్తిగా సప్లయి చేయబడును. అందువల్ల సబ్బులు విరివిగా తయారు కాగలవు

నూలు వస్త్రములు ఉన్నిగుడ్డలు

నూలువస్త్రములకు, ఉన్నివస్త్రములకు కూడా ధరలు కంట్రోలు చేయబడును. స్వదేశసంస్థానముల ప్రభుత్వములుకూడా తోడ్పడినచో తప్ప బ్రిటిషు ఇండియాలో ఆయా సరకుల ధరలను సరిగ్గా కంట్రోలు చేయుటకు సాధ్యముకాదు. అనేక సంస్థానములుకూడా యీ ధరల కంట్రోలును అమలుపరచుచునేయున్నవి.

హిట్లరకోర్కె నెరవేరిన విధం

మాస్కో, జూలై 18: నేడు ఈ పురపీగులలో 67,000 మంది జర్మన్ సైనికులు ఒక నిర్బంధావాసానికి 21 మంది ఆఫీసర్లు నడిపించుక పోతున్నారు. విజయదుందుభి మ్రోగిస్తూ మాస్కోప్రవేశం చేస్తానని ముడేండ్లక్రితం హిట్లర్ గర్జించాడు.

ఈ బైటీలు జైలుకెప్పా రంగంలో పట్టబడినారు.

నగరాభివృద్ధికి అవరోధాలు

క్రొత్త కమిషనరు ప్రసంగం

మదరాసు, జూలై 18: కార్పొరేషను క్రొత్త కమిషనరు జె. పి. ఎల్. పినాయిగారికి, క్రిసెంటు యువజన సంఘంవారు నిన్న సాయంకాలం సన్మానించిరి. మేయరు డాక్టరు నియంతుల్లాగారు అధ్యక్షత వహించిరి.

సన్మానానికి కమిషనరు ప్రత్యుత్తర మొసంగుచు, కమిషనరు పినాయిగారు, నేటి పరిస్థితులలో మిలిటరీ అవసరాలకు సరకు మందు ఒసంగవలెను కనుక, సిరకు అవసరాలకు సరకు దొరకదు కనుక ఏపని చేదామన్న జరగడం కష్టమని చెప్పిరి. కంట్రాక్టరులందరూ మిలిటరీ పనులకే పోతున్నారు. ప్రజల సహాయంలేనిది నగరాన్ని అందంగా చేయలేం. ఇంప్రువుమెంటు ట్రస్టుబోర్డువచ్చినా సరకులేక ఎట్టి నిర్మాణాలు చేయలేకపోయేవే యిష్టంకట్టి యివ్వండి మరికొందెడులు పడగొట్టలేము. విన్యాస్యాత్మికంగా కొంత పనిచేయవచ్చునిరి.

మేయరు పన్యసేందు చదువు, ఇంప్రువుమెంటు ట్రస్టు బోర్డు అధ్యక్షునకు యెక్కువ అధికారాలు యివ్వలేదు కనుక పని బాగా జరగజాలదనిరి. మదరాసులో గత నాలుగేండ్లలో జాడ్యాలుతగ్గినవనియు చెప్పిరి పాల సప్లయి అభివృద్ధిగూర్చి కార్పొరేషనువారు తగు ఏర్పాటులు చేయామనుకుంటూ ఉండగ ప్రభుత్వంవారే ఆపనికి పూనుకొని విచారణలు జరిపించుచున్నారని తెలిపిరి.

ఉద్యోగుల మార్పు

ఎం. సత్యనారాయణగారు విశాఖపట్నం జిల్లా వ్యవసాయశాఖాధికారిగ నియమింపబడిరి!

వి. పి. ఎచ్చున్ని మీనను స్పెషలు ప్రెసు ఆడ్వైజరు 6 వారాలు సెలవొసంగబడిరి.

మినప్పప్పు సప్లయి

మదరాసు కలక్టరు యిట్లు ప్రకటించుచున్నారు:—

జులయిమాసం కోటాలో 615 బస్తాల మినప్పప్పు వచ్చి 134 చిల్లర వ్యాపారస్తులకు పంచబడినది. పడి 0-11-0 చూ॥ విక్రయించబడెను. మనిషికి ఒక పడికి మించి విక్రయించరాదని ఉత్తరువు చేయబడెను. మరో 898 బస్తాలు మినములు నగరంలోనికి వచ్చినవి. అవి త్వరలో విక్రేతలకు పంచబడును. మఫ్యశ్రాష్ట్రముల నుండి మరో 100 టన్నుల మినములు యీ నగరానికి ఏర్పాటు చేయబడెను.

మదరాసు మహిళాసభ

మదరాసు మహిళాసంఘములు నిన్న సాయంకాలం సర్వెంట్సు ఆఫ్ ఇండియా మందిరమునందు ఆమ్మస్వామి వాధనుగారి అధ్యక్షతకు సభచేసి, నగరంలో స్త్రీల కాలేజీలయందు యీ వత్సరంచేరిన విద్యార్థినులకు చోటు చాలలేదనియు, ఎక్కువమందిని చేర్చుకొనుటకు అవకాశములిచ్చి, అవసరమయితే క్రొత్త కాలేజీలను స్థాపించాలనియు ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానించిరి.

కస్తూరిబా స్మారకనిధి వసూలునందు సహాయపడుటకు తీర్మానించబడెను.

దక్షిణాఫ్రికా ఆంధ్రులకు చెన్నపురి ఆంధ్రమహాసభ సందేశం

దక్షిణాఫ్రికా ఆంధ్రమహాసభ పదమూడవ సంవత్సరాది సమిష్టి సమావేశ సందర్భమున చెన్నపురి ఆంధ్రపౌరుల తరఫున చెన్నపురి ఆంధ్రమహాసభవారు ఈ సందేశమును పంపుచున్నారు.

"దక్షిణాఫ్రికా ఆంధ్రసోదరులు ఆంధ్రజాతియాభ్యున్నతికై చేయుకృషి మాకు చాల సంతోషమును కలిగించుచున్నది. ఆంధ్రసోదరులు జరుపు నీ సమావేశము జయప్రదముగ నెరవేరుగాక యని మేము హృదయపూర్వకముగ కోరుచున్నాము."

ప్రపంచరక్షణ సంస్థ

రష్యా చైనాలు ఒకే సభలో పాల్గొనవు

వాషింగుటన్, జూలై 18: ప్రపంచరక్షణ సంస్థను ఒక దానిని ఏర్పాటుచేసే నిమిత్తం ఒక సభ ఆగస్టుమాసంలో కూడునని అనౌకారికత్వ ప్రకటించడమైనది. ఈ సమావేశాలలో ఒకేసారి రష్యా, చైనాలు పాల్గొనవు. పసిఫిక్ రంగంలో తాటస్థ్యం తమ విధానం గనుక రష్యములు ఈ వైఖరిని అవలంబించినిరని తోస్తున్నది.

మొదట చర్చలు బ్రిటను, అమెరికా, సోవియటురష్యాలకు మధ్య జరుగునవని తెలుస్తున్నది. రాయిటరు.

బెర్లిన్‌పై దాడి

లండను, జూలై 18: రాత్రి బ్రిటిషు విమానాలు బెర్లిన్‌పై కనుపించినవని జర్మను వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులు చెట్టి,

షరాఫ్ మర్చంట్,

బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.

షరాపు లండరివద్ద దొరకును.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును నమస్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 45 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



హెచ్చు శక్తితో తేలికబరువు

ఆ భావము పెరుగుచున్నది: గమనసాధనముల విషయములో ఇండియా ఒక క్రొత్త యుగమునకు చేరుకొనియుండెనని మీకు సింప్సనుయొక్క ఇంజనీర్లు, నాలుగేండ్లక్రితమే, చెప్పగలిగి యుందురు.

వారు అప్పుడే ఒక ప్రొడ్యూసర్ గాస్ప్లాంటు తయారుచేసి యుండిరి. అది రూపమునను, నిర్మాణమునందును ఇంకను ముందుకు తీసుకరాబడినది.

మోటారుబండ్లకు తగులగలిగిన ఎట్టిఒత్తిడులనుగానిఅత్యధికముగ నిగ్రహించునట్లు అది నిర్మింపబడినవి.

ఇక దానిబరువు తేలికగాను, బలము లధికముగాను ఉండుట వలన ఎంతటి బడిదుమకులుగల రోడ్లమీద నయినను బండి మెత్తగను, సుళువుగను పోగలుగును.

సింప్సన్ & కంపెనీ, లిమిటెడ్.
మౌంటురోడ్డు, మద్రాసు.

1840లో స్థాపింపబడిన ఒక ఇండియ కర్మాగారము

నేటి శ్రేష్ఠమైన పెట్టుబడి నేషనల్ సేవింగ్సు సర్టిఫికెటు.

PASSING SHOW

మీ ఆరోగ్యంకోసం

ప్యాసింగ్ షో

వాడండి



ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను నేదదీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అవి వాడినే పొగపీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో

10 సిగరెట్లు 2½ అణాలు.

VPSC/80

మదనపల్లి ఖాదీ భాండార్ వార్షికోత్సవం

చేతి పరిశ్రమల ప్రాముఖ్యం గూర్చి ప్రసంగాలు

(స్వకీయ విలేఖరి)

మదనపల్లి, జూలై 16: ఈ వేళ ఉదయం బిసెంటు హాలులో మదనపల్లి ఖాదీ భాండార్ పదవ వార్షికోత్సవ సందర్భంలో ఖాదీ వస్త్రప్రదర్శనం జరిగింది. తొడిపత్రి మూలాఖాదీ ప్రతిష్ఠాపనాధ్యక్షులైన శ్రీ మూలా నారాయణస్వామిగారధ్యక్షత వహించిరి. శ్రీకల్లూరు సుబ్బరావు ఎం. ఎల్. ఎ. గారు వస్త్రప్రదర్శనాన్ని బహిరంగ పఱచిరి.

ఖద్దరు భాండారుకు చేరిన శ్రీ నూతి రాధాకృష్ణయ్యగారు నారాయణస్వామి గారికిన్ని సుబ్బరావుగారికిన్ని స్వాగతము చెప్పుచూ వారు రాయలసీమలో ఖద్దరు ఉద్యమానికి చేస్తూవున్న సేవను గూర్చి ప్రశంసించిరి.

చిత్తూరు వాస్తవ్యులు సి. దాస్ గారు వందేమాతరగీతం పాడిన పిమ్మట శ్రీ ఎ. సుందరరావుగారు వార్షికోత్సవం జయప్రదముగ జరుగవలెనని వచ్చిన సందేశాలను చదివిరి. మహాత్మాగాంధి, అయ్యదేవర కాళేశ్వరరావు, బెజవాడ గోపాలరెడ్డి, డంకన్ గ్రీక్ లీస్, కజిన్నుపతి, బనారస్ బొంబాయి అహ్మదాబాద్ ఖద్దరు భాండారు వారలు సందేశాలు పంపినవారిలో ముఖ్యులు.

శ్రీ సుబ్బారావుగారి ప్రసంగం

కల్లూరు సుబ్బారావుగారు ప్రదర్శనాన్ని బహిరంగపరుస్తూ "గాంధిగారు నిర్మాణకార్యక్రమంలో ఖద్దరు ఉద్యమానికి యిచ్చిన ప్రాముఖ్యాన్ని వెల్లడిచేసిరి. భారతదేశంలో స్వయం సాయంమీద ఆధారపడిన గ్రామవాసులసమాలుపడుకుట, బట్టలునేయుట అనునవి అనుబంధ వృత్తులు. బ్రిటిషు ప్రభుత్వ వ్యాపారదృష్టితో మనదేశములో ప్రవేశించి రాజ్యాన్ని స్థాపించిన మీదట చేతి పరిశ్రమలకు ప్రోత్సాహం పూర్తిగ నశించింది. దానితో ఖద్దరుకళకూడా పతనం కలిగింది. అయితే రోజులు మారినవి. ఈనాడు క్రమముగ ఖద్దరుకు ప్రాముఖ్యం వస్తూవుంది. విద్యాధికులైన యువతీయువకులు ముందుగ ఖద్దరు ధారణకు పూనుకొని మార్గదర్శకులు కావాలి. ప్రభుత్వపు చట్టాలు ఖద్దరు విధిగ ధరించవలెనని చెప్పవక్కర లేదు. ఖద్దరు ధరించినట్లయితే యెంతమంది భారతీయులు బ్రతుకుతున్నారో అనే అంశంయోజిస్తే చాలు. యుద్ధానంతరం దేశంను బాగుపఱచడంలో ముఖ్యమైన అంశం ఖద్దరు పరిశ్రమను అభివృద్ధిచేయడం. దీని అభివృద్ధియాలమునే దేశంలో బీదలు నెమ్మదిగ బ్రతుకగల్గుతారనే అంశం నిదర్శనమూలముగ యేర్పడింది. గాంధిగారు ఏర్పాటుచేసిన నిర్ణీతములైన కూలీలనిచ్చి తయారుచేయించిన ఖద్దరువల్ల యీనాడు మూలఖాదీవారి లెక్కలనుబట్టి రాయలసీమలో 15000 మంది బీదలు గౌరవప్రదంగ జీవనం గడుపుకుంటూ వున్నారు.

మదనపల్లి ఖాదీ భాండార్ వారు యీ విషయంలో ఎక్కువగ శ్రద్ధతో పరిసరవత్సరాలగ పాటుపడడము ప్రశంసనీయము" అని చెప్పి శ్రీ సుబ్బారావుగారు ఉపన్యాసమును ముగించిరి.

ప్రదర్శనం

వస్త్ర ప్రదర్శనానికి రకరకములైన బట్టనూలూ ఖాదీవారు పంపించియుండిరి. అందులో ధర్మవరంలో నేసిన సున్నితమైన జరీ చీరలు పంచెలూ చాల ఆకర్షణీయంగ ఉండెను.

వార్షికోత్సవం

సాయంకాలం శ్రీ మూలా నారాయణస్వామిగారి అధ్యక్షతక్రింద బిసెంటుహాలులో వార్షికోత్సవ సమావేశం జరిగింది. శ్రీ నూతి రాధాకృష్ణయ్యగారు వార్షిక నివేదిక సమర్పిస్తూ మదనపల్లిలో ఖాదీ ఉద్యమాభివృద్ధిని గూర్చి వివరించిరి. శ్రీ మూలా నారాయణస్వామిగారు తమ అధ్యక్షోపన్యాసంలో భారతదేశంలో కుటీర పరిశ్రమలను స్థాపించవలసిన ఆవశ్యకత యెంతేని కలదని ఉద్ఘోషించిరి. యుద్ధ సమయములందు గాని యుద్ధానంతరమునగాని మనదేశంలో చేతిపనులు అభివృద్ధి చెందినచో నిరుద్యోగము అంతరించుట, బీదజనులకు జీవనోపాధి గలుగుట యేర్పడునని చెప్పిరి.

నూతి రాధాకృష్ణయ్యగారు అభివందనాలర్పించిరి. అతిథుల కందఱికి ఖద్దరు భాండారు ప్రొప్రైటర్లు శ్రీ నూతి రాధాకృష్ణయ్య, టి. యం. శ్రీనివాసరావుగార్లు విందుచేసిరి.

శ్రీ పరలక్ష్మి వ్రతోత్సవం

ఈ ఆగష్టు నెల 4 తేదీ శుక్రవారం నారాయణవనమందు వేంచేసియుండు శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి వారికిన్ని శ్రీ పద్మావతీ తాయారమ్మకున్ను ఉదయం 7 ఘంటలు మొదలు 12 ఘంటలవరకు సుగంధాది ద్రవ్యములతో దివ్యాభిషేకమున్ను, రాత్రి 8 ఘంటలు మొదలు దివ్యరత్నాభరణాలంకారములతో నధిక శ్రద్ధాభక్తి భజన వేదఘోష శ్రీలక్ష్మీ సహస్ర నామార్చనలతో ఉత్సవమున్ను జరుగును.

బాసింలో ఆర్ట్స్ కాలేజీ స్థాపన

నైజాం ప్రభుత్వపు చర్యపై ప్రముఖుల అసంతృప్తి

(మా విలేఖరుల వద్దనుండి)

హైదరాబాదు, జూలై 13: హైదరాబాదులో ఉన్న ప్రభుత్వ కాలేజీలలో చదువగోరు విద్యార్థుల కందరకును అవకాశము లభించునుండుటవల్ల శ్రీదత్తాత్రేయ ప్రసాదుగారు (హైకోర్టువకీలు) ఉస్మానియా విశ్వవిద్యాలయమున కనుబంధముగా ఒక కాలేజీని స్థాపింప యత్నించిరి. కాని దానికి నిజాంప్రభుత్వమువారు, విశ్వవిద్యాలయాధికారులు అనుమతి నియ్యలేదు. ఇప్పుడు నాందేడు జిల్లా (నిజాము)కు సరిహద్దువకు దగ్గరగా ఉన్న బాసిం (పి. పి. బరాడు) అను పట్టణములో శ్రీ దత్తాత్రేయ ప్రసాదుగారు నాగపూరువిశ్వవిద్యాలయముక్రింద ఒక కాలేజీని ఏర్పాటు చేసినారు. ఈ నెల 10 వ తేదీని జిల్లా కలక్టరుగారిచే ప్రారంభోత్సవ మొనర్చబడినది. 200 మంది విద్యార్థులకు కావలసిన వసతులు ఏర్పాటు చేయబడినవి. ఇంటర్ జూనియరు, బి. ఎ. జూనియరు తరగతులు పెట్టబడినవి. ప్రస్తుతము శాస్త్రములు బోధింపబడవు. ఇది నిజాంరాష్ట్ర ఆర్టస్ కాన్ఫరెన్సు పక్షమున స్థాపింపబడినది.

స్థానిక పత్రికలు-నాయకులు-శ్రీ దత్తాత్రేయప్రసాదు గారిని ప్రశంసించుచును, నిజాం ప్రభుత్వమును, ప్రభుత్వ కాలేజీలలో విద్యార్థుల నందరను తాము చేర్చుకొనక, ప్రయివేటు కాలేజీలకు అవకాశ మియ్యనందులకు ఖండించుచు సంపాదకీయములను, స్టేటుమెంటుల నిచ్చిరి.

గుంటూరులో లక్ష్మణ రాయవర్ధంతి

గుంటూరు, జూలై 13: గుంటూరుపట్టణ అభ్యుదయ రచయితలసంఘ యాజమాన్యాన డాక్టరు శ్రీ మాదేమండ రామారావుగారి అధ్యక్షతను శ్రీ కొమట్లాజు లక్ష్మణరావుగారి వర్ధంతి జయప్రదంగా జరిగింది.

అధ్యక్షులవారి అనుమతిమీద శ్రీయుత కొండా వెంకటప్పయ్య పంతులు గారు అభ్యుదయ రచయితల సంఘమువారి ప్రయత్నాన్ని ఆశీర్వదిస్తూ యిచ్చిన సందేశాన్ని శ్రీ వున్నవ లక్ష్మీనారాయణగారి సందేశాన్ని శ్రీ కోదండరామశాస్త్రిగారు చదివారు.

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు సభను ప్రారంభించారు. శ్రీ లక్ష్మణరావుగారి పరిశోధన విశేషాలను ప్రశంసిస్తూ వారివైయక్తిక జీవితానుభవాలను వివరించియున్నట్లుగా ఆంధ్రలోకము విస్మరించిన మహాపురుషుని వర్ధంత్యుత్సవమును దిగ్విజయంగా జరుపుటకును, వారిపేర సంచికను ప్రచురించుటకును సంకల్పించిన అభ్యుదయరచయితల సంఘమునకు తమ కృతజ్ఞతాభివందనముల దెలిపిరి.

పిదప శ్రీ మంత్రిప్రగడ సాంబశివరావుగారు, శ్రీ లక్ష్మణరావుగారిని గూర్చి వ్యక్తిపరముగా తనకు తెలిసిన సంగతులను రసోచితముగా ప్రసంగించిరి.

శ్రీ మందలపర్తి పుణ్యేంద్రశర్మ గారు శ్రీ లక్ష్మణరావుగారి ప్రతిభావిశేషములను ప్రశంసించిరి.

పిమ్మట అధ్యక్షులు తమ "Jurnal of Ardhra History & culture" అను పత్రిక సంచిక నొకదానిని శ్రీ లక్ష్మణరావుగారిపేర ప్రచురింతు మనిరి. ఆంధ్రచారిత్రక పరిశోధకుల దుర్గతిలోనే శ్రీ లక్ష్మణరావుగారిని విస్మరించుటగూడ యిమిడియున్నదనిరి. నేటికైనను శ్రీ లక్ష్మణరావుగారి వర్ధంతిని జయప్రదముగా జరుపుచున్న అభ్యుదయ రచయితల సంఘం నభినందించిరి.

గుంటూరు రాడికల్ డెమోక్రెటిక్ పక్షసభ

జెనాలి, జూలై 17: గుంటూరు జిల్లా రాడికల్ డెమోక్రెటిక్ పార్టీ రాష్ట్రీయ సమావేశం నేటితో పూర్తిఅయింది. కేంద్ర కార్యకర్తసభ్యులైన శ్రీ అబ్బూరు రామకృష్ణ రావుగారు అధ్యక్షత వహించారు. ఎం. వి. శాస్త్రిగారు రానందున ప్రారంభోపన్యాసం చదువబడింది. భారతదేశ సాంఘిక, ఆర్థిక వ్యవస్థను సంపూర్తిగా మార్చివేయడం అవసరమని రామకృష్ణరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో తెలియజేశారు.

నరసారావుపేట, జూలై 14: చిల్లర సాంబయ్యపంతులు తహసీలుదారుగారు ఇచ్చట నుండి సెలవుపై పోవుటయూ, వారిస్థానే శ్రీ పరుచూరి రాములింగయ్య చౌదరిగారు వచ్చి చార్జీ పుచ్చుకొన్న సందర్భమున స్థానిక వర్తక సంఘమువారు మెప్పొటి నాయంత్రం శ్రీ కూనిశెట్టి లక్ష్మయ్యగారి సభ్యత్వమునందును, బాబూసూరికిచ్చి ఆంజనేయశాస్త్రి, పబ్బతి రంగనాయకులు మొదలగువారు నిన్నపాయంత్రము ఏంజలు టాకీసునినియాయందును గొప్ప ఆల్పాహార విందులు ఏర్పాటుచేయగా యీ విందులకు ఉద్యోగ, ఉద్యోగేతర ప్రముఖులుహాజరైరి.

నంద్యాలలో విజిలెన్సుకమిటీ స్థాపన

అనంతపూరు కళాశాల ప్రిన్సిపాలు చర్య ఖండన

(మా విలేఖరుల వద్దనుండి)

నంద్యాల, జూలై 16: యీ పురమందు కంట్రోలు రేటును మించి ఎక్కువ రేట్లతో విక్రయించుచుండు బ్లాకుమార్కెటును నిరోధించు వుద్దేశముతో నంద్యాల పట్టణ విజిలెన్సుకమిటీ డా॥ కైప సుబ్రహ్మణ్య శర్మగారి అధ్యక్షతను జరిగిన ఒక సమావేశమునందు ఏర్పరచబడెను. డా॥ కైప సుబ్రహ్మణ్యశర్మగారు అధ్యక్షులుగను, శ్రీయుతులు అల్వకొండ వెంకట సుబ్బయ్య, కోడి నరసింహంగార్లు కార్యదర్శులుగను ఆ కమిటీకి ఎన్నుకొనబడిరి.

యీ పురమందు కిరసినాయిలు విక్రయింప ప్రస్తుతము గావింపబడియున్న ఏర్పాట్లు మిక్కిలి అసంతృప్తికరముగాను, ప్రజలకు మిక్కిలి అననుకూలముగాను ఉంటున్నవి. గాన యీ పురమందు కిరసినాయిల్ రేషనింగు ప్రవేశపెట్టవలసినదిగాను, రేషను షాపులకు ప్రస్తుతము సరఫరా చేయబడుచున్న బియ్యము, జొన్నలు మిక్కిలి తక్కరకములై యున్నందున, యికముందైన మంచిరకములు సరఫరా చేయవలసినదిగా అధికార్లను కోరుచూ సమావేశమున తీర్మానించబడెను.

కళాశాల ప్రిన్సిపాలువైఖరి ఖండన

రాయలసీమ జిల్లాలనుండి వెళ్లిన పెక్కండ్రు విద్యార్థులకు అనంతపురము నందలి రాయలసీమ కళాశాలలో ప్రవేశమివ్వ నిరాకరించిన ఆ కళాశాల ప్రిన్సిపలుగారి చర్యను మిక్కిలి నిరసించుచూ, రాయలసీమ విద్యాభివృద్ధియందు శ్రద్ధవహించు వ్యక్తులనే ఆ కళాశాల ప్రిన్సిపలుగా నియమించవలసినదని ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించిరి

పాలకొల్లులో నూలుకు గిరాకి

చేనేత పారిశ్రామికుల అగచాట్లు

పాలకొల్లు, జూలై 14: పాలకొల్లు చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు యిట్లు వ్రాయుచున్నారు:

పాలకొల్లులో 250 మగ్గములు ఉన్నవి. కాని ప్రస్తుతం మార్కెట్టులో నూలు దొరకకపోవుటచే మగ్గాలు కాళీగా యున్నవి. యీ పరిస్థితి కొద్దిరోజులు సాగితే చేనేతపరిశ్రమ పూర్తిగా దెబ్బతింటుంది. దీనితో పారిశ్రామికులు జీవనభృతిలేక కరువుకి గురికావలసి వస్తారు. యిట్టి పరిస్థితులకు పారిశ్రామికులు గురికాకుండా చేయాలనే యుద్దేశంతో చేనేత పారిశ్రామిక సంఘం పారిశ్రామికులకు కావలసిన నూలు లెక్కలనుతీసి సెక్రటరీ కమీషనరుగారికి ఏలూరుకుపంపారు. నూలు సరఫరాకు మార్గాలనుకూడా సూచించారు గవర్నమెంటువారు ప్రత్యేకంగా డిపో తెరచి దాని ద్వారా నూలు సప్లయి చేయుట, సంఘానికే లైసెన్సు యిచ్చి సంఘానికి నూలుసరఫరా చేయుట సూచింపబడెను. పరిస్థితుల దుస్థితిని గ్రహించి ప్రభుత్వం వెంటనే నూలు సరఫరా సౌకర్యాలు కలిగించి అధికోత్పత్తికి తోడ్పడవలసిందిగా కోరుచున్నాము.

వారమునకు కావలసిన నూలు వివరం

నెం 20 రు పందలపాకనూలు పౌనులు 150, నెం 20 రు మధుర నూలు పౌ॥ 1600, నెం 40 రు పైనీరునూలు పౌ॥ 698, నెం 60 రు పైనీరునూలు పౌ॥ 279, నెం 80 రు పైనీరునూలు పౌ॥ 53, నెం 100 రు పైనీరునూలు పౌ॥ 10.

నిడుబ్రోలు ప్రాంతంలో వర్షాలు

నిడుబ్రోలు, జూలై 14: యిప్పటికివారం రోజులనుంచి ప్రతిరోజు వానలు కురియుచునే యున్నవి. పల్లపుభూములు అన్ని జలమయమై మునిగిపోయినవి. కొన్ని గ్రామాదులకు పరదలు గూడా వచ్చినవి. లేత నారుమళ్లు మునిగిపోయినవి. లేత నారు నాటువేసిన భూములు నానాటికి మునిగినందున తిరిగి నాటుపేయవలసి వచ్చినది. కొన్ని భూములలో యింతవరకు నాట్లు వేయలేదు. యిందుచేత యీ సంవత్సరము పంట చాలా తక్కువగా పండునని రైతులు చెప్పుచున్నారు. యింకా ఆకాశమంతా మేఘములతో నిండియున్నది.

గుంటూరులో తెలగా విద్యార్థి వసతిగృహము

గుంటూరు, జూలై 13: పేనుగొండ జమీందార్లు పండిత, కవిశేఖర, శ్రీ జ్వాలా లక్ష్మయ్యనాయుడుగారిచే తెలగా మహాజనసంఘము తరఫున బ్రాడీపేటలో వెంకటేశ్వర భవనమున, తెలగా విద్యార్థి వసతిగృహ ప్రారంభోత్సవమును గడచిన సోమవారమున జరుపబడెను. శ్రీ లక్ష్మయ్యనాయుడుగారి అధ్యక్షతను సభ జరుపబడెను.

VINKOLA

వింకోలా

తీవ్రమయిన జబ్బుపడి లేచినతరువాత శీఘ్రముగా కోలుకొనుటకు ఆదర్శమైన టానిక్. కోల్పోయిన ఆరోగ్యమును యిది చేకూర్చును.

STANDARD PHARMACEUTICAL WORKS LTD.

మద్రాసు డిపో మేనేజరు: వి. పి. శివంగారు,

114, సైనియప్పనాయక్ వీధి, పి. టి., మద్రాసు.

అధ్యక్ష మధుర్ బాబు శక్తిఔషధాలయ, ఢక్కా.

హెడ్డాఫీసు: ఢక్కా (బెంగాల్) బ్రాంచీలు: ఇండియా, బర్మా అంతటను కలవు

మద్రాసు బ్రాంచి: 157, బ్రాడ్వే, జి. టి.

1. చ్యవనప్రాశ: శరీరమునకు బలము చేకూర్చి, ఉపిరితిత్తులు, నరముల నిర్మాణమును చక్కపరచును. దగ్గు, ఉబ్బసము, క్షయ, మొదలైన సమస్తమగు ఉపిరితిత్తుల వ్యాధులను, వార్ధక్య చిహ్నములను పోగొట్టును. ఒకటి కేజి రు. 6-12-0 (64 తులాలు)

2. సిద్ధ మకరధ్వజ: మిక్కిలి శక్తివంతముగా పనిచేయు గొప్ప శాస్త్రీయ ఔషధము. సరియైన అనుపానములతో సేవించిన యెడల. నాడీ బలక్షయ వ్యాధులన్నిటిని, హెచ్చు శ్రమవల్ల గాని, హెచ్చు రతివల్ల గాని యేర్పడిన బలహీనతను, పోగొట్టును. పుంస్త్వ హీనతకు గుణమిచ్చుటలో దీనికి సాటిలేదు. ఒకటి కేజి రు. 28-2-0.

3. వసంతకుసుమాకరరసము:



ఇంద్రియ-మూత్రసంబంధమైన సమస్తవ్యాధులకు రామబాణమువలె పనిచేయు అపోహమైన శాస్త్రీయ చికిత్స. అతిమూత్రమును పోగొట్టును చక్కెరను తగ్గించును. బలమును శక్తినిచేకూర్చి పుంస్త్వమును హెచ్చించును. ఒకటి 7 మాత్రలు రు. 4-3-0.

ప్రొప్రయిటర్లు:—అధ్యక్ష, మధుర మోహన్, లాల్ మోహన్, శ్రీ ఫణీంద్ర మోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

అల్యూమినియం & యిత్తడి పాత్రలు

* లోహములు దొరకకపోవుటవల్ల, నిత్యకృత్యమునకు కావలసిన పాత్రలు లభించుట మిక్కిలి కష్టప్రదమై యున్నది. ఇండియా అల్యూమినియం ఉత్పత్తి, విశేషముగా జరుగుచున్నప్పటికిని, అత్యవసరకార్యములకే చాలకుండా యున్నది. తుక్కు, ముక్కలను సంపాదించు అవకాశము అన్నియు పుపయోగింపబడుచున్నవి. ధరలు విపరీతముగ నున్నవి,
* ఈపరిస్థితులను చక్కపరచుటకు, ఎంతో ఖర్చుతో అల్యూమినియం దిగుమతిచేయించుటకు యేర్పాటుచేసియున్నాము. మొదటి కంటైనర్ మెంటు చేరినది. కాని అది అత్యవసరకార్యములకు వినియోగింపబడినది. 2వ లాటు, 2, 3 మాసములలో రాగలదు. దానివల్ల, తుక్కుపరచలలో సప్లయిలు హెచ్చుటకుపీలుకలుగును.
* ఈలోపుగా, గవర్నమెంటువారు అన్నిరాష్ట్రములలోను పెద్దుప్యాక్టరీలద్వారా ప్రతిమాసమును, సుమారు 8 మొదలు 10లక్షల పౌనులు, పుష్టమైనకగరంలో పూతపూయబడిన ఇత్తడిపాత్రలను సప్లయిచేయుటకు ఒక ముఖ్యమైనఏర్పాటు గావించుకొన్నారు.
* ఈపాత్రలు ఆగస్టునుంచి స్టాంపువేసినఖరీదులో దొరకును. కొనుగోలుచార్లు యీస్టాంపువేసిన దరలవిషయమై జాగ్రతవహించుదవలెనని కోరుచున్నాము. ఒక అనుకూలమైన దరకు పూసిన సామాను పౌను 1-8 రు 2/4/-ల కంటె మించియుండదు.

జీవన్‌లాల్ (1929) లిమిటెడ్.

కలకత్తా - బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - రాజమండ్రి - ఏజెన్ - రంగూన్

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 1/12/- సం॥ర ఫలితం సెలవారీ రు 2.

పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

రేమన్‌వారి "మలోలినా"

మలేరియాకును ఇతర ఉష్ణప్రదేశముల జ్వరములకున్ను ప్రసిద్ధిచెందిన ఔషధము. లివరు, స్ప్లీను వ్యాధులనుకూడ పనిచేయును. 6 ఔ॥ బుడ్డి రు. 1/8/- డజను రు. 15/12 గ్రోసు రు. 162/- పోస్టేజి వగైరా అదనము.

రేమన్ లేబరేటరీస్,

పో. బా. 12210, కలకత్తా.

నవయౌవనము

శాశ్వతపుష్టి, శుక్రవృద్ధి రమణవిలాసిని యుక్తసమయమందు సర్వమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు 1 మదనమంజరీఫార్మసీ, 184, బైనాలుబాదు, నుండరాను ఏలూరు:—రాఘవ్ మెడికల్ స్టోర్సు. రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కం., మెయిన్‌రోడ్డు పాలకొల్లు:—బాంకే బ్రదర్సు కంపెనీ. కాకినాడ:—సీతారామ బ్రదర్స్, పాలకొల్లు రు బల్లారి:—ఇ. ఎస్. కృష్ణయ్య, కంబిలబజారు తిరుపతి:—త్రివిధ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్ తుంగభద్ర:—గట్టు రామయ్యప్ప అండ్ సన్సు.

టాన్‌సినాల్

గొంతుకండలకు (టాన్‌సిల్స్) ఆపరేషనులేకుండ గ్యారంటీగా కుదుర్చును.
6,500 కేసులు నయముచేయబడినవి
4) దినములకు రు. 9, 2) దినములకు రు. 5. వి. పి. చార్జీలు వేరు.
అన్ని మందుషాపుల్లో దొరుకును

నర్వీట

ఒక్కసారి పట్టుచుండి, నరములకు పటుత్వమిచ్చి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేయును.
40 దినములకు రు 5, 20 దినములకు రు. 2-12-0. వి. పి చార్జీలు వేరు

టాన్‌సినాల్ లేబరేటరి
53, గోవిందప్పనాయక్ వీధి,
జి. టి., మద్రాసు.

Want Blossom-White Teeth?

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.

DENTOXYL TOOTH PASTE

SOLD AT ALL CHEMISTS.

THE DENTOXYL CO., Sedar, KARACHI.

పో. బా. 3116 యునైటెడ్ ఫిల్మ్స్ లేబరేటరీ, బొంబాయి. (ఆంధ్రడిస్ట్రిక్ట్)
ట్యూబు 1-8 రు 1/- వంతున అన్ని స్టోర్సలో దొరకును.

"లివర్‌టెక్స్"
పిల్లల కడుపులో బల్లదాపుకు

వీరా కుటుంబము.....

తమ క్షేమమునకు భారతదేశపు యుద్ధ పీఠములపైన ఆధారపడియుండును. మన యోధులు సముద్రముమీదను, నేలమీదను, గాలియందును పోరుచు ఇండియాను రక్షించుచున్నారు. కనీసజనులవారినుంచి ఇండియాను రక్షించుటకు ప్రజలందరు సహాయపడవలెను. భారత విమానదళమున పైలట్లు కావలెను. మీ పుత్రుని భా. వి. ద. న చేరనిండు. అతడు ప్రకృతమున మంచి గౌరవమును కలిగిన ఉద్యోగమును సంపాదించుటయే కాదు. యుద్ధానంతరమున విజయంతమగు జీవితమునకు పునాదులు వేసినవాడగును.

17½ మొదలు 28 సంవత్సరాల లోపు వయస్సు గల అభ్యర్థులు ఐ. ఎ. ఎఫ్. లో ఆఫీసర్ కాడెట్స్‌గా చేరుదురు. వారికి రోజుకు రు 5-4 లున్నూ వివాహితులైనచో నెలకు రు 55/- లున్నూ ఇవ్వబడును. నివాసవసతి, భోజనము దంతచికిత్స, వైద్యచికిత్స ఉచితము. విమానమును నడపుటలో యెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తి చేసినవారు నెలకు రు 40గ్రే/-ల జీతముమీద ప్రొబేషనరీ కమీషన్డ్ ఆఫీసర్లుగా నియమింపబడుదురు ఆ ప్రొబేషనరీ కాలము పైనతరువాత, నెలకు రు 490/-ల జీతముమీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఆరు నెలలు తృప్తికరముగా పనిచేసిన తరువాత, నెలకు రు 530/-ల జీతముమీద ఫ్లయింగు ఆఫీసరుగా నియమింపబడుదురు. తరువాత ప్రమోషను, తన శక్తి సామర్థ్యములమీదను, యెస్టాబ్లిషుమెంటులో ఖాళీలు వచ్చినదాని మీదను ఆధారపడియుండును. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

I A. F. Z 2290 దరఖాస్తుఫారము యేరిక్రూటింగు ఆఫీసులో గైనా, జనరల్ పోస్టాఫీసు, పోలీసు కమీషనరు, ప్రొవిన్షియల్ సెక్రెటరీ-బోర్డు సెక్రటరీ, లోకల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుల వద్ద నైనా దొరకును.
ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానము నందు పనిచేయుడు.

Fly with the I.A.F

937

మద్రాసు సెక్రటరీ. ప్రొవిన్షియల్ బోర్డు, సెనెట్ హౌస్, చేపాక్, ట్రిప్లికేన్. మద్రాస్.

యుద్ధానంతరం క్రొత్త రైలుమార్గాల నిర్మాణం

కృష్ణాజిల్లాబోర్డువారి సూచనలు

మీ విలేఖరుల వద్దనుండి

బందరు, జూలై 16: కృష్ణాజిల్లాబోర్డు వారి సాధారణసభ నిన్న సాయంకాలము బెజవాడలోని లోకల్‌ఫండు ఆఫీసైంటు ఇంజనీరుగారి ఆఫీసులో ఖాన్ బహద్దూర్ మహమ్మద్ హుసేనియాన్ సాహెబు బహద్దూర్‌గారి అధ్యక్షతన జరిగెను. బోర్డువారు చర్చించి తీర్మానించిన 68 విషయములలోను కల ముఖ్య విషయములు దిగువ తెలుపబడినవి.

(1) లోకల్‌ఫండ్ ఆస్పత్రులలోనివచ్చే ఖాళీలలో నియమించుటకుగాను తగినదియైన ఒక స్త్రీ, ఒక పురుష నర్సింగు ఆర్డర్లీలను రిజర్వులోనుంచి పోషించవలెనని ప్రభుత్వము వారు పంపిన ఆర్డరు ప్రకారము యిద్దరు నర్సింగు ఆర్డర్లీలను రైట్రినిగు నిమిత్తము నెలకు 1 కి రూ 8/-ల చొప్పున స్టయ్‌ఫండుగా మంజూరు చేసిన -(2) పామర్రు బోర్డు హైస్కూలులో కెమిస్ట్రి పాఠము 1944-45 సం॥ము నుండి నేర్పుటకు కావలసిన లేబరేటరీకి గాను అగు ఖర్చు రూ 1000/- లలో ఆ గ్రామస్థులు సగము నిచ్చుటకును, బోర్డువారు సగమును చ్చుటకు అనగా రు 500/-ల నిచ్చుటకును తీర్మానింపబడెను.

క్రొత్త రైలుమార్గాల నిర్మాణం

(3) ఇండియా గవర్నమెంటు రైల్వే డిపార్టుమెంటువారు 9-3-44 తేదీగల ఉత్తరమును పంపుచూ యుద్ధానంతరము గ్రామీణ నిర్మింపబడు రైలుమార్గముల గురించి బోర్డువారి అభిప్రాయములను తెలుపవలెనని కోరగా బోర్డువారు (a) అవనిగడ్డ నుంచి చల్లపల్లి, పామర్రు, గుడివాడ మార్గము గుండా నూజివీడు రైలుస్టేషనుకు (b) నూజివీడు రైలుస్టేషన్ నుండి నూజివీడు, విస్సన్నపేట, తిరువూరు, మధిర రైలుస్టేషనుకు నుండి నందిగామకు లైనులు నిర్మించవలెనని ఇంజనీరుగారు సూచనలు పీఠగ్రీరముగా ఆమోదింపబడెను, (4) బోర్డు మెట్రోలజీ సెంటర్లను (1) కొనకంచి నుండి కంచికచర్ల (2) గుంజనుంచి గన్నవరమునకు ట్రాంసుఫరు చేయుటను హెల్తు కమిటీ సిఫార్సునకు పంపబడెను. (5) జిల్లాలోని అన్ని ఆది ఆంధ్రమ్యూజియమ్లను ఉచితముగా పుస్తకములు, సలహాలు సప్లయి చేయుటకుగాను బడ్జెటు కమిటీకి సిఫారసు చేయడమైనది. (6) బందరు తాలూకా రాయవరం గ్రామములో బాలికలకు ప్రత్యేక పాఠశాలను ఇద్దరు ఉపాధ్యాయులతో 1-7-44 వ తేదీ నుండి ప్రారంభించుటకు తీర్మానింపబడెను.

మీటింగు తదనంతరము బోర్డు మెంబర్లకు అధ్యక్షులవారు, రావుబహదూరు అలపాటి శివరావుగారు మ్యూజియములో గొప్ప అల్పాహారవిందు దొడగిరి.

విశాఖపట్నంజిల్లా గ్రంథాలయ సంఘము

అనకాపల్లి, జూలై 10: పై సంఘపు కార్యవర్గ సమావేశము నేటి సాయంకాలము 4 గంటలకు స్థానిక శ్రీ శారదా గ్రంథాలయ భవనమందు శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారి అధ్యక్షతను జరుపబడెను. జిల్లా గ్రంథాలయ మహాసభను అనకాపల్లిలో జరుపవలసినదిగా శ్రీ శారదా గ్రంథాలయ సంఘమువారిని కోరుచు తీర్మానించిరి. జిల్లాయందలి గ్రంథాలయముల సంగ్రహచరిత్రను తెలుపవలసినదిగా గ్రంథాలయాభిమానులను కోరుచూ తీర్మానము గావింపబడెను. ఈనెల 20, 21 తేదీలలో నిజాం రాష్ట్రీయ దలి సింగరేణికాలరీస్ గ్రామమందు జరుగనున్న 25వ ఆంధ్ర జిల్లా గ్రంథాలయ మహాసభకు ఈ జిల్లాయందలి ప్రతిగ్రంథాలయమువారును, తమప్రతినిధులను పంపవలసినదిగా హెచ్చరించుచూ తీర్మానము గావింపబడెను.

నందిగామ, జూలై 16: స్థానిక స్టేషనరీ వ్యాపారుల సమావేశము శ్రీయుత రాజా పెద్ద సుబ్బాయుడుశెట్టిగారి అధ్యక్షతను జరుపబడి నందిగామ స్టేషనరీ వ్యాపారుల సంఘము ఏర్పాటు చేయబడెను. శ్రీయుత రాజా పెద్దసుబ్బాయుడుశెట్టిగారు అధ్యక్షులుగను, శ్రీయుత వంకదారి చిన్నపుల్లయ్యశెట్టిగారు ఉపాధ్యక్షులుగను, శ్రీయుత హెచ్. షిబాహుసేన్ సాహెబుగారు కార్యదర్శిగను, శ్రీయుత డి. సి. ఎల్లప్పగారు సహాయ కార్యదర్శిగను, శ్రీయుత అత్తార్ హుసేన్ సాహెబుగారు కోశాధికారిగను ఆ సంఘకార్యవర్గమునకు ఎన్నుకొనిరి.

తిరుత్తని, జూలై 15: నిన్న టి దినము సాయంత్రము తిరుత్తని యందలి అరణి వారి సత్రమునందు జరిగిన సాహిత్య గోష్ఠిలో శ్రీ బూదూరు రామానుజులు రెడ్డిగారు, "ఆంధ్ర సాహిత్యమందలి పాతపాటలు" అను విషయమును గూర్చి సోదాహరణముగ ఉపన్యసించుచు నామరూపములు లేక కాలగర్భమున కలసిపోవుచున్న పాతపాటల నన్నిటిని సేకరించి గ్రంథముల రూపమున చెలామణి చూపవలసిన అవశ్యకతను గూర్చి ఉద్బోధించిరి.

ఉలవలను దొంగ మార్కెట్టులోకి పోనివ్వవద్దు

సరకు అందరికి లభించేటట్లు కృషి చెయ్యవలెను

బెజవాడ, జూలై 15: కృష్ణాజిల్లా రైతు సంఘ ప్రభావ కార్యదర్శి కొల్లాయిడ్డి రాజగోపాలరావుగారు యీ క్రింది ప్రకటన చేస్తున్నారు:—

15 వ తేదీ ఆంధ్రప్రభలో కృష్ణాజిల్లాలో ఏయే వర్తకులకు ఉలవల అమ్మకానికై పర్మిట్లు యిచ్చిందీ జిల్లాకలెక్టరుగారు ప్రకటించారు. ఈ ప్రకటన రైతులకెంతో ఉపయోగకరం. కాని యీవచ్చిన ఉలవలను దొంగమార్కెట్టులోకి పోనీయకుండా మాత్రం చూడాల్సియున్నది. అందుకు గాను కంట్రోలు ధరనుకూడా ప్రకటించి, ఎవరికి ఎన్నవసరుకువచ్చేదీ తెలియచేస్తే సురక్షితపరుపయోగకరంగా ఉంటుంది. కాబట్టి తక్షణమే ఈవివరాలనుకూడ ప్రకటించవలసినదిగా కోరుతున్నాము. ఇంతేకాక యీ వచ్చినసరుకు అందరికి లభ్యమయ్యేటట్టు చేయడ కోసం గ్రామమునిసిపు సర్టిఫైచేసినవారికే ఉలవలు యిచ్చేయేర్పాటుకూడా చేయవలసియుంటుంది.

ఈ ఉలవల విషయంలో రైతుసోదరులు వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మనజిల్లాలో చాలకాలమనుంచి ఉలవల సప్లయి సరిగాలేనందువల్లనూ, సప్లయి అవుతున్న సరుకుకు ధరలు విపరీతంగా వుండటంవల్లనూ రైతులు అనేక యిబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉలవలు బొత్తిగా దొరక్కపోవడం మూలాన పశువులకు ఉలవలకు బదులు ఇతర ధాన్యాలను దాణాగా వుపయోగించడం కూడా జరుగుతోంది. అంచేతనే రైతు సంఘాల తరఫున అనేకసార్లు ఉలవలను వెంటనే సప్లయి చేయించవలసిందనీ, సప్లయి అవుతున్న ఉలవలను అందరికీ అందుబాటయ్యేటటు చూడాలనీ జిల్లాకలెక్టరుగారికి తెలియపర్చడం జరిగింది.

ఆయా ప్రాంతాల్లోని వర్తకులకు సరుకు వచ్చినవెంటనే కంట్రోలుధరలకు విడుదల చేయించుటకూ, అందరికీ సరుకు అందేటట్టు చూచుటకూ మనం కృషి చేయాలి.

అనకాపల్లిలో వర్తక గుమాస్తాల సంఘం

అనకాపల్లి, జూలై 11: పై సంఘము వారి ప్రథమ వార్షికోత్సవము అనకాపల్లి శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానమందు 9-7-44 ఆదివారము శ్రీ ఉప్పులపత్యనారాయణశ్రేష్టిగారి అధ్యక్షతను జరుపబడెను. ఆంధ్ర ప్రొవిన్షియల్ పాన్ యంపాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కొప్పరపూరి సత్యనారాయణగారు సభాప్రారంభము కావించిరి.

ఈవార్షికోత్సవసందర్భమున 10-7-44 సాయంకాలము వర్తక సంఘమువారి గౌరవార్థము శ్రీ కె. జగన్నాథరాజు, యిన్ కంటాక్సు ఆఫీసరు వారి ఆధిపత్యమున అల్పాహారవిందు గావింపబడి, గుమస్తాల సంఘమువారిచే వినతిపత్ర సమర్పణము జరుపబడెను.

ఇల్లు కూలుటవల్ల మరణం

నంద్యాల, జూలై 16: కోయిలకుంట్ల తాలూకాయందలి కలుగొట్ల గ్రామమున గత సోమవారం సాయంత్రమున బోగం శేషన్న అను నతడు భార్య, యిరువురు బిడ్డలతో యింటియందుండగా, ఎక్కువగా కురిసిన వర్షముల ఫలితముగా యిల్లు కూలెను. ఆ సమయమందు ఆ గ్రామమందుండిన రేవనూతస్టేషను పోలీసు సబ్ యిన్‌స్పెక్టరుగారు ఆ వార్త తెలిసిన వెంటనే ఆ ప్రదేశమునకు వెళ్లి, మట్టిక్రింద బడియుండిన వారిని బయటకు దీసిరి. శేషన్నకు, అతనిభార్యకు కొలది గాయములు గల్గెను.

గుంటూరులో ఆహారపరిస్థితి

గుంటూరు, జూలై 15: గుంటూరులో అధికారవర్గమువారు ఈనెల అంతములో బియ్యపు రేషన్ డిపోలకు "సన్న" బియ్యము (మంచి బియ్యము) రవాణాచేయునని తెలియజేశారట. సన్న బియ్యము 34 రేషన్ డిపోలకు యివ్వబడును. ప్రస్తుతము యిచ్చుచున్న బియ్యపు ఖరీదుకంటె కొంచెము ఎక్కువగా సన్న బియ్యము అమ్మబడును.

దంపుడుబియ్యము ప్రత్యేక రేషన్ డిపోలలో రవాణా చేయబడును. దంపుడుబియ్యము కావలసినవారు డాక్టర్లనుండి "సర్టిఫికేటు" హాజరుచేయవలెను.

ప్రస్తుతము 54 రేషనుడిపోలకు సప్లయి చేయుచున్న బియ్యము యేమాత్రము బాగుగా లేవు.

నెల్లూరుకు ఉన్నత బాలికా పాఠశాల

శ్రీమతి అమ్ముస్వామినాథనుగారు ప్రారంభోత్సవం జరిపిరి

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, జూలై 16: ఈ దినం దరగు మిట్టలో ఉదు॥ 10½ గంటలకు శ్రీ కస్తూరీదేవి బాలికోన్నతపాఠశాల ప్రారంభోత్సవము పాఠశాలభవనపు ఆవరణలో శ్రీమతి యస్. బి. ఇ. శ్రేయిల్ సతి (విద్యాశాఖాధికారిణి) అధ్యక్షత క్రింద శ్రీమతి కే. అమ్ముస్వామినాథన్ (మద్రాసు) గారిచే జరుపబడినది శ్రీ సరసగవి మోగర్ల రామకృష్ణయ్య బి ఏ, బి. ఎల్, గారి ప్రార్థనతో సభ మొదలిడినది.

సభారంభమున పాఠశాల కార్యదర్శి శ్రీయుత కేబాల దశరథరామి రెడ్డిగారు పాఠశాలను స్థాపించుటకై పడిన పాట్లను విద్యాశాఖాధికారిణిగారి సహకారమును వివరించిరి.

పిమ్మట శ్రీమతి ఇ. శ్రేయిలు గారు స్త్రీ విద్యావిషయమై ప్రసంగించుచు అందుకొంతకు నెల్లూరులోపాటు బదుచుండిన శ్రీయుత తిక్కవరపు రామిరెడ్డిగారి వదాన్యతను కొనియాడి ధనికులు తమ ధనమును స్త్రీ విద్యాన్యాయికి వ్యయము చేయుట ముదావహమనియు, దేవుడు మానవులలో నొకరికొకరు ప్రేమించుచు సర్వసమానత్వముతో సహాయము చేసుకొనుటచే తృప్తి చెందుచు గాన స్త్రీలకు పురుషులతో సమానశిక్షల నిచ్చి వారిలో విద్యా వ్యాప్తి కలిగించవలెనని చెప్పిరి.

పిమ్మట శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారు ప్రారంభోత్సవంజరుపుచు స్త్రీ విద్య ఆవశ్యకతనుగురించి వివరించి చెప్పిరి. స్త్రీలకందరికి కళాశాల విద్య అవసరము కాదనియు ఏకో కొందరికి మాత్రము అది ఉపయుక్తమైనను సర్వసాధారణముగ స్త్రీలకు స్వయం ఆలోచనశక్తిని వృద్ధి పొందించుదిగాన ఉన్నతవిద్య లభించిన నాయనవలయు పీరు నుడివిరి.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రుపన్యసించుచు ఆంధ్రదేశములోనిబాలికాపాఠశాలలలో యీ ఉన్నత పాఠశాల 11 వ దనియు, ఇది ఒక్కటే మిషనరీలకు చెందనిదైనదనియు చెప్పిరి. నెల్లూరులోనున్న గవర్నమెంటు బాలికామాధ్యమిక పాఠశాలనుకూడ ఉన్నత పాఠశాలగ మార్చిన బాగుండునని పీరు కోరగ ఇచ్చేయులు పతిగారు యింకను 2 బాలికోన్నత పాఠశాలలు రానున్నవని తెల్పిరి.

చిత్తూరు జిల్లాలో కాయగూరల పంట

ప్రభుత్వము వారి స్కీము

తిరుత్తని, జూలై 15: చిత్తూరుజిల్లాలో కాయగూరలను పండించుటకుగాను ఒక స్కీము యిదివరకే ప్రభుత్వమువారి ఆలోచనయందుండిన కారణమున నమలించి తిరుపతి దేవస్థానము యెస్టేటుకు జెందిన నగరిగ్రామమున రైతులనుండి 500 యకరముల భూమిని గుత్తకు దీసికొని పనులు ఆరంభించియున్నారు.

ప్రభుత్వము వారి స్కీమునను సరించి ప్రత్యేకముగ ఉద్యోగవర్గమును నియమించి ఆభూములలో కాయగూరలు పండించు ప్రయత్నము లప్పటికప్పుడే సాగించుచున్నారు. ఇందుకొరకు ప్రభుత్వము వారు 50 వేల రూ. మంజూరు చేసియున్నారు. ఈ భూములలో అన్ని విధములైన ఆకుకూరలు, కాయకూరలు, వంగ, బెండ, పొట్ల, గుమ్మడి, చిక్కుడు, బటాణీ వగైరా కాయలు, చిలకడదుంప, కందవగైరా గడ్డ దినుసులు డిపార్టుమెంటు తరఫున పండించుటకు భూములను తయారించుచు విత్తనములను వేయుచున్నారు.

మొత్తమునకు యీస్కీము మూలమున యీ ప్రాంతమునందలి కాయగూరల కొరతవరకు తీరగలదనిపించుచున్నది. స్వ. వి.

మార్కాపురం, జూలై 14: స్థానిక కోఆపరేటివ్ స్టోర్సు యెన్నికలు కర్నూలు జిల్లా డిప్యూటీ కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రారుగారి యాజమాన్యమున జరిగెను. అందు శ్రీ పి. సుబ్బరామయ్యగారు (అడ్వకేటు) రామదుగు రామయ్యశ్రేష్టిగారు, వి. వెంకటరెడ్డి (వకీలు), జి. వి. రామచంద్రరావు (వకీలు), కోనా సత్యనారాయణరావు (వకీలు) గార్లు డైరక్టర్లుగ యెన్నుకోబడిరి. పి. సుబ్బరామయ్యగారు బి. ఎ. యల్. యల్. బి, పి. వెంకటరెడ్డి బి. ఎ. బి. యల్.. రామదుగు రామయ్యశ్రేష్టిగార్లు అధ్యక్షు, కార్యదర్శి, సహాయ కార్యదర్శులుగ, యెన్నుకోబడిరి.

ఈ పట్టణమునకు శ్రీ పి.నరసింహయ్యగారిని పంచాయతీబోర్డు యెడిక్యూటివు ఆఫీసరుగా నియమించగా వచ్చి చార్జి తీసుకున్నారు..

కరువు నిర్మూలనకు కల్పతరువు

తుంగభద్ర ప్రాజెక్టుగూర్చి బళ్లారి పౌరసభ తీర్మానం

బళ్లారి, జూలై 17: రాయలసీమ మండలములో దీర్ఘకాలికమును రూపురేఖలకు బలపత్రిమను సాధనమైన తుంగభద్ర ప్రాజెక్టుత్వరలో ప్రారంభించవలెనని మదరాసు, మైసూరు, హైదరాబాదు ప్రభుత్వములను కోరుచు, ఒకటంబకేసు కుదుర్చుకొన్నందుకు పదకు ప్రభుత్వములను, ముఖ్యముగా కొంతి రామమూర్తిగారి నభినందించుచు, తీర్మానము నిన్న సాంబమూర్తి మైదానములో జరిగిన బహిరంగ సమావేశములో ఆమోదింపబడెను.

యస్. వి. శెట్టిగారధ్యక్షత వహించిరి. శ్రీరామరాజగోపాలశెట్టి, వై. యస్. హనుమంతరావుగార్లు, కొంతి రామమూర్తిగారి పట్టుదలను, కార్యశూరతను ప్రశంసించిరి. వెంటనే పని ప్రారంభించి, ప్రాజెక్టు నీటిని పంటల కందజేయవలెనని కోరిరి.

ఆంధ్రరాష్ట్రీయయువజన విద్యార్థి కాంగ్రెసుల రాయబారవర్గం

గుంటూరు, జూలై 16: ఆంధ్రరాష్ట్రీయ యువజన విద్యార్థి కాంగ్రెసుల తరఫున శ్రీయుత వల్లభనేని కాశీశ్వరనాథంగారి నాయకత్వాన మహాత్ముని దగ్గరకు పంచగని వెళ్ళి ఆంధ్రరాష్ట్రీ రాజకీయ ఆర్థిక పరిస్థితులు వారికి నివేదించి బాపూజీ ఆశీర్వాదములు పొందిన మంచి వచ్చినారు. వారు గుంటూరుపట్టణ యువజన విద్యార్థి కాంగ్రెసువారి ఆహ్వానముపై నిన్న యిచ్చటికి జేరినారు. నిన్న జరిగిన యువజన విద్యార్థి బృందపు యిష్టాగోష్ఠిలో పాల్గొనగలిగిన సంభాషణలు విపులముగా వివరించారు. తేపు పీరు బెజవాడ వెళ్ళెదరు. రాష్ట్రమంతటా రాయబార వర్గములో పాల్గొనినవారు సంచారము చేసి వచ్చినపరిస్థితులను ప్రజల కెరుకపరుస్తారు. అనివిద్యార్థి కాంగ్రెసు కార్యక్రమ ప్రకటిస్తున్నారు.

శ్రీ బుయిను సాంబమూర్తిగారు

మదరాసు, జూలై 18:—

ఆం. రా. కస్తూరిబా నిధి సంఘాన్యక్షులు శ్రీ బుయిను సాంబమూర్తిగారు నిన్న సాయంత్రం మెయిల్లో పలిగోలి జిల్లా సంచారార్థం వెళ్లారు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 18:

వేరుసెనగ: (531 పౌ॥ బస్తా 1 కి ఎక్సుకాస్టు గిడ్డంగులు) క్రొత్తరకం సెలెక్టెడ్ డిటా అపీరువెం 75-10-0 వేరుసెనగ మూడు (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1 కి వెక్కురరకం స్టాండర్డు ఎక్సుపెల్లర్ పేర్సు టూత్సు లోపల 169-0-0 170-0-0 పెంకాయమూడు 38 పౌనుగంటిక్సు 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ దిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంటి 11 వ రకం 200-0-0

పత్తెర: కాన్పూరు 46 0-9. 49 2 9 బంగారు, వెండి: పవరను 1 కి (ఎల్లరదర) 51-12-0 పెట్టాబంగారు తులం 75-10-0 వీరువెండి తులము 100 కి (రెడి) 136 0-0 తులంవెండి 1 కి 1-6 0.

పేల్‌టాక్సు. ప్రత్యేకం.

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిచీలలు 1" రు. 0-7-0 నుండి 0-8-0 2" నుండి 3" పౌను 1కి 0-7-0 నుండి 0-8-0 3" నుండి 6" పౌను 0-7-0 నుండి 0-8-0 ఇనుము కొయ్యమరచీలలు పిలింగు 1 కి 2-8-0 4-8-0 చేతిపంపులు నెం. 2 32-0-0 ఇంగ్లీషు చేతిపంపులు ఇండియను రకము 22-0-0: గొట్టపూతుల పంపులు 1¼" 1½" 8 నుండి 12-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ¾" 2-12-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు స్టాకులేదు ఎం. ఎస్. రౌండు రేకులు ½" రు. 20 నుండి రు. 25. ¾" రు. 18-0-0 నుండి రు. 22-0-0 ½" రు. 18-0-0 నుండి 22-0-0 ఉక్కురేకులు 4" × 2" × 2" 13 రేకులకట్ట 50-0-0 మలాము రేకు 26 బి. డబ్ల్యు. జి. 30-0-0 24 బి. డబ్ల్యు. జి. 30-0-0 22 బి. డబ్ల్యు. జి. 25-0-0 మలాము తీగెలు 16 నుండి 20 వరకు బి. డబ్ల్యు. జి. 2-0-0 నుండి 3-8 0 1 పౌను. యం. యస్. అడ్డగడియములు మరలు 1 పౌ ¾" 1-0-0. ½" పైగ 0-12-0: ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు ¼" నుండి ½" 2-1-0 యల్. బి. ¼" పైగా 2-8-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూలై 17:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21.64/21.64: డిసెంబరు 21.47/21.47 జనవరి 21.41/21.41 మార్చి 21.34/21.34 మే 21.16/21.16 జూలై 20.97/20.97 మిడ్లింగ్ హోలరు 22.43

అర్జెంటైనా (గరిష్ఠధర) 21.78
(కనిష్ఠధర) 21.61

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల 21.73
నేటి ముగింపు వెల 21.64

అమెరికా వైమానికులకు ఉరిశిక్ష

జపాను హెచ్చరిక

న్యూయార్కు, జూలై 16: ఇచ్చట వినబడినట్టియు, నైరుతి పెసిఫికునందలి అమెరికను సైనికులకు పంపబడినట్టియు జపాను రేడియో బ్రాడ్‌కాస్టు వార్తలో ఈక్రింది విధముగా కలదు "జపాను దీవులలోని ఉత్తర క్యూషూ ద్వీపముపై గతమాసము జరిగిన దాడిలో పట్టుబడిన అమెరికను వైమానికులు చాలమంది ఉరితీయబడిరి."

'జపాను గడ్డమీద పడునట్టి లేక దుముకునట్టి మిత్ర వైమానికులు ఉరితీయబడుదురు' అని బ్రాడ్‌కాస్టులో హెచ్చరిక గావింపబడినది. రాయిటరు

మ్యూజియం సెలవు

ఎగ్మూరులోని ప్రభుత్వ మ్యూజియం నుగు కారం 20 వ తేదీన సూర్యగ్రహణ మగుటచే మూసివేయబడును.

కావలెను

రైల్వేలలో ఉద్యోగములు కోరు వారు 300 మంది అభ్యర్థులు కావలెను. నెలసరి స్కాలర్‌షిప్పు, యూనిఫారము. రైలుఖర్చు ఇవ్వబడును. స్టాంపుతో ఈక్రింది వారికి వ్రాయుడు: The Superintendent, Ry. Training School, Ambala City.

ఉచిత సలహా

పండిత ఇ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము

బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు ఉపయోగించుడు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

తపాలాపెట్టె 278,
ఎగ్మూరు :: మద్రాసు.

పండితారాధ్యచరిత్ర

ద్విపదవాఙ్మయములో అద్వితీయమైన ప్రసిద్ధిగడించినది పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్ర. జానుతెనుగుసౌందర్యమున కిది ఆటపట్టు. అటువంటి ఉత్తమ గ్రంథమునకు నిర్దుష్టమయిన ప్రచురణ మా 'పండితారాధ్యచరిత్ర.' మూలమందలి విశేషములను, గ్రంథవైశిష్ట్యమును, కవిజీవితగాథను కూలంకషముగా సమీక్షించి శ్రీ రా॥ చిలుకూరి నారాయణరావుగారు బహుప్రమపడి వ్రాసిన బృహత్పీఠిక మా ప్రచురణ ప్రత్యేకత్వమును ఇనుమడింపజేయుచున్నది. పండితారాధ్యచరిత్రము ఇటువంటి ఉత్తమోత్తమప్రచురణ 'సభతో సభవిష్యతి.' నేడే ఒక కాపీ తెప్పించుకొని, చూచి, చదివి, జానుతెనుగు నుడికారములను, పలుకుబళ్లను, సౌందర్యమును గ్రహింపుడు.

చక్కని క్యాలికో బైండు. ప్యాకింగు పోస్టేజితో సహా వెల రూ. 6-4-0.

ఆంధ్ర గ్రంథమాల: తపాలాపెట్టె 212: మద్రాసు

మద్రాస్ ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారి 13-7-44 వ తేదీ నోటిఫికేషను

1. మద్రాసుమిల్లు స్టాండర్డుగుడ్డల (పంపకము, అమ్మకముల కంట్రోలు) ఆర్డరు, 1943 కు షెడ్యూలులో తెల్పబడిన లైసెన్సు నిబంధనలలో 12 వ నిబంధనక్రింద, పై ఆర్డరుక్రింద లైసెన్సు పొందియున్న ప్రతివారును ది 24-7-1944 న వ్యాపారము ముగించి నప్పటికి తమవద్ద అమ్మక మిగిలియున్న మిల్లు స్టాండర్డుబట్టల స్టాకులనుగురించి ఈక్రింద నమోనా ఎంట్రీలతో యిచ్చియున్న ఫారములో ఒక స్టేటుమెంటును యివ్వవలెనని ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారు యిందుమూలముగా తెల్పుచున్నారు.

గల్లా:— తాలూకా —

లైసెన్సుదారుని పేరు, అడ్రసు:

ది 24-7-44 న వ్యాపారము ముగియునప్పటికి అమ్మక మిగిలియున్న మిల్లు స్టాండర్డుగుడ్డల స్టేటుమెంటు.

గ్రూపు	ఐటం నెం.	గుడ్డ వర్ణన - కొలతలు	అమ్మక మిగిలియున్న మొత్తము (గజములు)
(1)	(2)	(3)	(4)
STD—14	7	డ్రిల్లు—29½ × 40 గజములు	100
STD—20	5	షర్టింగు—35" × 38 గజములు	250
STD—20	7	ధోవతి—49" × 10/2 గజములు. 1/8" అంచులు	1000
STD—40	29	పీరె—1" అంచు—44" × 8/1 గజములు	240

గమనిక:—తెలుపుచేయబడిన, లేక రంగుచేయబడిన, లేక చేతిఆద్దకము చేయబడిన మిల్లు స్టాండర్డుబట్టలయొక్క అమ్మక మిగిలిపోయిన స్టాకులు, అవి ఏ రకములుంటకు, గ్రూపుకు చెందునో వాటికి సంబంధించిన అంకెలలో కలుపవలెను.

2. స్టేటుమెంటు మూడుప్రతులుగ తయారుచేయవలెను. ఒకప్రతి తమ తాలూకా తహసీల్దారుగారికిని, ఒకటి తమ జిల్లాకలెక్టరుగారికిని, మిగిలినది మద్రాసు ప్రొవిన్షియల్ టెక్స్టయిలు కమిషనరుగారికిని పంపవలెను.

3. స్టేటుమెంటు ది 24-7-44 న వ్యాపారము ముగిసినప్పుడు తయారుచేసి మనిషిద్వారాగాని, పోస్టుద్వారాగాని ది 25-7-44 న పంపవలెను. మనిషిద్వారా పంపినచో అది ఏ అధికారికి పంపబడినదో, వారివద్దనుంచి అది-అందినట్లు చీటీ సేకరించవలెను. పోస్టుద్వారా పంపినచో సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగులు తీసికొనవలెను.

4. ఈ స్టేటుమెంటు యివ్వనివారుగాని, సక్రమముగా లేని స్టేటుమెంటు యిచ్చినవారుగాని ఇండియారక్షణనిబంధన 81 (4) క్రింద శిక్షింపబడగలరని గమనించవలెను.

యస్. వెంకటేశ్వరన్,
ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమిషనరు.

అనుభవ హోమోపతి వైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు లేటలెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగ